సాగర్ పరిధిలో ఎండిపోతున్న చెరువులు

ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ భాను వీర ప్రసాద్



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో సాగర్ కాల్వల పరిధిలోని 242 గ్రామాల్లో ఉన్న మంచినీటి చెరువులు ఎండిపోతున్నాయి. ఆయా గ్రామాల్లోని చెరువుల్లో ఉన్న నీరు నెలాఖరు వరకు వస్తుంది. ఈ చెరువులను నెలాఖరులోపు నింపక పోతే సెప్టెంబర్ 1 నుంచి సాగర్ పరిధిలోని 242 మంచినీటి పథకాలు పని చేసే అవకాశం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి మంచినీటి చెరువుల సమస్యను తెలియజేశాం... ఇటీవల ప్రభుత్వం శ్రీశైలం నుంచి సాగర్‌కు రెండు టిఎంసిలను విడుదల చేసింది. సాగర్ నుంచి తెలంగాణ, ఎపిలకు ఒక్కొక్క టీఎంసి చొప్పున విడుదల చేశారు. సాగర్ నుంచి విడుదల చేసిన ఒక టీఎంసి నీరు బుగ్గవాగుకు చేరింది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో సాగర్ కాల్వల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంచినీటి చెరువులను నింపాలంటే 4-5 టిఎంసిల నీరు అవసరం. ప్రభుత్వం రెండు జిల్లాలకు 4-5 టీఎంసిలను విడుదల చేస్తేనే సెప్టెంబర్ నుంచి ప్రజలకు రక్షిత మంచినీటి పథకాల ద్వారా తాగు నీరు అందించే అవకాశం ఉంది. వర్షాలు రాకపోతే నెలఖరులోపు చెరువులు నింపాల్సిందే. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖ ఉన్నతాదికారులకు లిఖిత పూర్వకంగా తెలిపారు. జిల్లాలోని కృష్ణా పశ్చిమ డెల్టా, గుంటూరు ఛానల్ పరిధిలో ఈ సమస్య లేదు. పట్టిసీమ నీరు రావడంతో అక్కడ చెరువులు కూడా నిండాయి.

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో ముప్పు క్యాన్సర్, చర్మ, ఊపిరితిత్తుల
- వ్యాధులు సంక్రమించే ప్రమాదం
- గణనాథుడి మట్టి విగ్రహాలతోనే మేలు
- పర్యావరణ హితం కోసం ఉద్యమించాల్సిన సమయం

5000 లీటర్లు.. వెయ్యి విగ్రహాలకు వినియోగించే రసాయనాలు

100000 కిలోలు.. వెయ్యి విగ్రహాలకు వాడే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్



జయహో గ్రీన్ గణపతి

చవితి వేడుకకు వినాయకుడు ముస్తాబవుతున్నాడు. శుక్రవారం వినాయ క చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నవరాత్రి పూజలకు గజముఖనాథుడు ముస్తాబవుతున్నాడు. పర్యావరణానికి హా ని కల గని రీతిలో వినాయక చవితి జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉం ది. చవితి పందిళ్ల నిర్వాహకులు పర్యావరణానికి హాని కలిగించని విగ్రహాలపై దృష్టి సారిస్తే మంచిదని పర్యావరణ హితులు కోరుతున్నారు. మట్టి విగ్రహం ప్రకృతి అందించే రంగులు, ఆకులు, అలములు వీటితో ముగించే నవరాత్రులు అందరికీ వెలుగులు అంటు న్నారు వారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాలు నిమజ్జనం ద్వారా నదులు, చెరువులు, కాలువలను తద్వారా వాతావరణాన్ని కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఈ ఏడాది విగ్రహాలను మండపాల్లో నెలకొల్పేందుకు ముందే అం దరూ మేల్కొనాలి. ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థలు, ప ర్యావరణ మిత్రులు, కళాశాలల సామాజిక విభాగాల వారు, నిపుణులు, కాలుష్య నియంత్రణ మండలి, పోలీ స్‌శాఖ అధికారులు ఇలా ప్రతి ఒక్కరూ వారి వంతు బాధ్యతగా మట్టి విగ్రహాలపై ప్రచారం కల్పించాలి. విద్యాలయాల ఎన్ ఎస్ఎస్ విద్యార్థులు, అధికారులు మట్టి గణపయ్యలే మేలంటూ ముక్త కంఠంతో ముం దుకు రావాలి.



మేల్కొనకుంటే విషతుల్యమే..?

గతేడాది నగరంలో దాదాపు 1000 భారీ, మధ్యస్థాయి విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటికి ఒక్కో విగ్రహానికి స్థాయిని బట్టి నాలుగు నుంచి ఎనిమిది లీటర్ల రసాయనాలను వాడారు. సరాసరి ఐదు లీట ర్లు తీసుకున్నా 5000 లీటర్ల రసాయనాలు వినియోగించినట్లు లెక్క. ఒక్కో విగ్రహం తయారీకి సగటున 100 కిలోల ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను వినియోగించారు. అంటే మొత్తంగా లక్ష కిలోల ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం జరిగింది. నిమజ్జనం రోజు న రంగుల రూపంలో మరో 50 క్వింటాళ్ల రంగుల విక్రయాలు జరిగిన ట్లు వ్యాపారులు తెలిపారు. వీటన్నింటిని నవరాత్రుల తర్వాత విగ్ర హం నిమజ్జనం రూపంలో జలాశయాల్లోకి చేర్చా రు. దీంతో పర్యావరణం ఎంత విషతుల్యమై ఉంటుం దో ఒక్కసారి ఊహించండి.

- ఆంధ్రజ్యోతి, గుంటూరు

ఒక్కసారి ఆలోచించండి..

బెంగళూరులోని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధ్యయనంలో తేలిన విషయాలు

- వినాయక విగ్రహాల నిమజ్జనం తర్వాత నీటిలో యాసిడ్‌ల శాతం పెరిగింది.
- విగ్రహాలు నిమజ్జనం చేసిన రాత్రి నీటిలో ఆక్సిజన్ శాతం తగ్గింది.
- నీటిలో మెర్క్యురీ, లెడ్ వంటి భార లోహాల శాతం పెరిగింది.
- మట్టితో చేసిన విగ్రహాలు నీటి లో గంటల్లో కరిగిపోగా, ప్లాస్టర్ ఆఫ్ ప్యా రిస్ చేసిన విగ్రహాలు కరగడానికి నెలలు, సంవత్సరాలు పట్టే అవ కాశం ఉంది.
- వంద లీటర్ల తాగే నీటిలో ఔన్స్ మో తాదు విషపూరిత రసాయన అవశేషాలు కలిస్తే 36 మం దికి క్యాన్సర్, చర్మ, ఊపిరితిత్తుల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది.



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 29 నుంచి నవంబర్ 30 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 23 తేదీలకు గురువారం జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబర్ 9 నుంచి డిసెంబర్ 21 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



డాక్టర్‌గారు థర్మామీటర్ పెట్టమన్నది నోట్లో..!!



విజయ్ డిజిటల్
వినాయకచవితి స్పెషల్ ఆఫర్స్
32 HD LED ₹16,500/-*
40 HD LED ₹25,500/-*
40 4K LED ₹38,990/-*
55 4K LED ₹69,900/-*
65 4K LED ₹99,990/-*
6.0 Kg Front Load ₹21,000/-*
6.5 Kg Front Load ₹26,500/-*
7.0 Kg Front Load ₹32,500/-*
170 Lts Single Door ₹9,990/-*
190 Lts Single Door ₹11,600/-*
210 Lts Single Door ₹14,550/-*
240 Lts Single Door ₹16,500/-*
250Lts Frost Free ₹20,000/-*
1.0 Ton Split AC ₹22,990/-*
1.5 Ton Split AC ₹26,990/-*
1.5 Ton Inverter AC ₹35,990/-*
కేవలం రూ.1/- చెల్లించి
మీకు నచ్చిన వస్తువు తీసుకెళ్ళండి
సెలెక్టెడ్ మోడల్స్ పై మాత్రమే
KALYANI ADS
iPhone
Available in 32 / 128 / 256 GB
iPhone 7 EMI Per Month ₹5000/-*
Galaxy S8 | S8+
S8 EMI Per Month ₹4825/-*
S8+ EMI Per Month ₹5491/-*
SAMSUNG Galaxy J7 Max
EMI Per Month ₹1790/-*
SAMSUNG Galaxy J7 PRO
EMI Per Month ₹2090/-*
CAPITAL FIRST
HDB FINANCIAL SERVICES From the trusted family of HDFC Bank
Paytm
BAJAJ FINSERV
0% Finance
ప్రతి కొనుగోలు పై ఒక ఆకర్షణీయమైన బహుమతి పొందండి
ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
వినాయకచవితి శుభాకాంక్షలు
LG SAMSUNG SONY Panasonic Haier Godrej GENERAL DAIKIN LLOYD IFB Videocon BOSCH Butterfly ONIDA
Our Stores
GUNTUR : Arundelpet, Main Road, ✆ 0863-2217717, 27
GUNTUR : Chandana Brothers Complex, Jinna Tower, ✆ 0863-2226464
GUNTUR : Haier Exclusive Showroom, Revenue Complex ✆ 0863-2345559
GUNTUR : Opp. L.V.R. Club, Kontepadu Main Road, ✆ 0863-2211559
GUNTUR : L.G. Best Shopee, ✆ 0863-2336464
GUNTUR : Mahatma Gandhi Inner Ring Road, ✆ 9246655559
TENALI : Gandhi Chowk, ✆ 08644-238827,47
MANGALAGIRI : RR Towers, Near Old Bus Stand, ✆ 08645-233664
NARASARAOPET : Bank Street, Arundelpet, ✆ 08647-222559, 229559
ONGOLE : Prasanna Nilayam, Kurnool Road, ✆ 08592-282620, 282621
CHILAKALURIPET : Sai Karthik Citi Centre, G.T. Road, ✆ 9640755559, 9640855559
VIJAYAWADA : Opp. Chennupati Petrol Bunk, Moghalrajpuram, ✆ 0866-2499008, 2499009
VIJAYAWADA : Bhavanipuram, Swathi Theatre Road, Sivalayam Center, ✆ 0866-2414193, 2414194

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల్లో మొండిచెయ్యి

మంగళగిరి: నియోజకవర్గంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు అధికారులు పదోన్నతుల్లో మొండిచెయ్యి చూపిస్తున్నారని ఏపీ ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లా రాజారావు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సీఆర్‌డీఏ, ఏఎన్‌యూ, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యుత్, సోషల్ వెల్ఫేర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖలలో కొందరు అధికారులు లంచాలు తీసుకుంటూ ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ఖాళీలను ఓసీలతో భర్తీ చేస్తున్నారనిఆయన ఆరోపించారు.

రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

● మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి ● మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక : కమిషనర్ ● స్పందన అంతంతమాత్రమే..

మంగళగిరి టౌన్: పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి సూచించారు. మంగళగిరి పట్టణ పరిధిలో వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమాన్ని చైర్మన్ చిరంజీవి ప్రారంభించి ప్రసంగించారు. బ్యాంకులు అందజేసిన రుణాలతో వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కొందరు రుణాలు పొంది సబ్సిడీ తీసుకుని యూనిట్ పెట్టకుండా దుర్వినియోగం చేస్తున్నారని, అలా చేస్తే భవిష్యత్తులో రుణం పొందేందుకు అనర్హులవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ నాగేశ్వరరావు, డీఈ వంపుమర్తి ఏడుకొండలు, వైస్‌చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు మున్నెం రమేష్‌బాబు, మంద్రు రాము, గోవాడ రవి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




రుణమేళా ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న చైర్మన్ గంజి చిరంజీవి, దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేస్తున్న బ్యాంకర్లు

72 గంటల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తి..

ఇంటర్వ్యూలు పూర్తయిన 72 గంటల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయనున్నట్లు కమిషనరు వీరనాగేశ్వరరావు తెలిపారు. బ్యాంకర్లు జాబితాలు పంపిస్తే సెలక్షన్ కమిటీ సంతకాలు చేసి ఓబీఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. లబ్ధిదారులు ఈ నెలాఖరులోపు సంబంధిత బ్యాంకులో రెండు ఖాతాలు తెరవాల్సి ఉంటుందన్నారు. వచ్చే నెల 15లోపు రుణాలు మంజూరు చేస్తారని, ఆ నెలాఖరులోపు యూనిట్లు ప్రారంభించాలని, అక్టోబరులో థర్డ్ పార్టీ వెరిఫికేషన్ జరుగుతుందని చెప్పారు.

రుణమేళాకు నామమాత్రపు స్పందన ...

పురపాలక సంఘ ఆవరణలో బుధవారం నిర్వహించిన రుణమేళాకు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. నిర్దేశ లక్ష్యం కన్నా తక్కువ మంది హాజరయ్యారు. 2017-18 సంవత్సరానికి గానూ మొత్తం 19 బ్యాంకుల ద్వారా వివిధ కార్పొరేషన్ల కింద 601 మందికి రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆన్‌లైన్‌లో 1,545 మంది అభ్యర్థులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం జరిగిన ఇంటర్వ్యూలకు లక్ష్యానికన్నా తక్కువగా 500 మంది మాత్రమే హాజరయ్యారు. ఆన్‌లైన్‌లో జరిగిన పొరపాట్ల కారణంగా కొంత మంది అభ్యర్థుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. అయితే హెల్ప్ డెస్క్ ద్వారా తప్పులను సరిచేసుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే వారి అభ్యర్థనలు పరిశీలిస్తామని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే గతేడాది దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో సక్రమంగా రుణాలు మంజూరు చేయలేకపోయారు. 375 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 175 మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారు. బ్యాంకర్లు, మున్సిపల్ అధికారులకు సమన్వయం లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

రుణ లబ్ధిదారుడికి చెక్కు పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

తాడేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2017-18 సంవత్సరానికి గానూ కార్పొరేషన్ రుణ లబ్ధిదారులకు బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన ఎస్సీ యాక్షన్ ప్లాన్ లబ్ధిదారుడు ఆరుమళ్ల సందీప్‌కుమార్‌కు కిరాణా, కాస్మొటిక్స్ వ్యాపార నిమిత్తం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అధికారులు రూ.రెండు లక్షల చెక్కు అందించారు. చెక్కు పంపిణీ కార్యక్రమంలో బ్యాంకు వడ్డేశ్వరం బ్రాంచి మేనేజరు టి.విజయ, ఎంపీడీవో పద్మావతి, జడ్పీటీసీ దండమూడి శైలజారాణి, ఎంపీపీ కత్తిక రాజ్యలక్ష్మి, ఈవోఆర్డీ కోయ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్సపై అవగాహన అవసరం

తాడేపల్లి: ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందని గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ఆచార్యులు డాక్టర్ కోలా విజయశేఖర్ అన్నారు. కేఎల్ యూనివర్సిటీ యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మండలంలోని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయవాడ ఇండియన్ రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కోలా విజయశేఖర్ ప్రయోగాత్మక వివరణ ద్వారా ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేఎల్‌యూ రెడ్‌క్రాస్ కోఆర్డినేటరు శివారెడ్డి, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, అసోసియేట్ డీన్ కే.రవీంద్రనాథ్, బీటీ హెచ్‌వోడీ డాక్టర్ కే.శ్రీనివాసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



ప్రథమ చికిత్స ప్రయోగాన్ని చూపుతున్న దృశ్యం

పాఠశాలకు బెంచీల బహూకరణ

మంగళగిరి రూరల్: మండలంలోని కాజ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)కు గ్రామానికి చెందిన ఈదా రవికుమార్, విష్ణుమొలకల మురళీకృష్ణలు పది బెంచీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో విల్సన్ వినోద్ మాట్లాడుతూ విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈదా నాగేంద్రరెడ్డి, ఎంపీటీసీ ఈదా ప్రతాపరెడ్డి, హెచ్ఎం కె.రజనీదేవి, బి.ప్రసన్న, జయరాజు, పావని, మాలతి పాల్గొన్నారు.

దాతల సాయంతో షారోన్ చిల్డ్రన్స్ హోంలో బోరు

మంగళగిరి రూరల్: మండలంలోని చినకాకానిలో నూతనంగా నిర్మిస్తున్న తలపెట్టిన షారోన్ చిల్డ్రన్ హోం శాశ్వత గృహంలో బేతపూడికి చెందిన కె.వెంకటేశ్వర్లు బోరు వేయించారు. ఆశ్రమ ప్రతినిధి డీజే నాయక్ మాట్లాడుతూ దాతల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

డ్రెయినేజీలో పడిన ఆవు

మంగళగిరి టౌన్: స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద మంగళవారం అర్ధరాత్రి ఓ ఆవు ప్రమాదవశాత్తూ ప్రధాన మురుగు కాలువలో పడింది. మూగజీవి రోదనకు చలించిన స్థానిక యువకులు, సమీప గృహాల వారు సుమారు గంటసేపు తీవ్రంగా శ్రమించిన అనంతరం ఎట్టకేలకు ఆవును బయటికి తీశారు. ఆవును బయటికి తీసేందుకు కృషి చేసిన యువతను స్థానికులు అభినందించారు.



కాపాడేందుకు శ్రమిస్తున్న స్థానికులు

మట్టి గణపయ్యే ముద్దు

మంగళగిరి టౌన్: వినాయక చవితి నాడు మట్టితో తయారు చేసిన గణనాథుని విగ్రహాలనే పూజించాలని కోరుతూ నేషనల్ గ్రీన్‌కోర్ (ఎన్‌జీసీ) సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి అరవింద మోడల్ స్కూల్, కుంచనపల్లి అరవింద హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మట్టిలో ఆవుపేడ, కొన్ని విత్తనాలు కలిపి విద్యార్థులతో చిన్న చిన్న మట్టి విగ్రహాలను తయారు చేయించారు. పూజల అనంతరం మట్టి ప్రతిమలను నిమజ్జనం చేయడం వలన విత్తనాలు మొలకెత్తడానికి, వాటికి మట్టి ఎరువుగానూ ఉపయోగపడుతుందని వివరించారు. పూజాపత్రి, సామగ్రి అంతా భూమిలో కలిసిపోయే వాటినే వాడాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ..

వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిస్తూ ఎస్ఎఫ్ఐ మంగళగిరి డివిజన్ కమిటీ ఆధ్వర్యాన బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.జ్యోతి మాట్లాడుతూ ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో ప్రజారోగ్యానికి, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. ర్యాలీలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎం.బాలాజీ, ఎం.మధు, హరి, నందు, శివకుమార్, వంశీ, వెంకటేష్, ఓంకార్ పాల్గొన్నారు.



మట్టి ప్రతిమతో చిన్నారి

విద్యార్థులకు బూట్లు పంపిణీ

తాడేపల్లి: మండలంలోని పెనుమాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (హెచ్ఈ)లో బుధవారం అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళ్లం పానకాలరెడ్డి మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఎంఈవో జ్యోతికిరణ్, ఎంపీటీసీలు బొక్కా స్వర్ణకుమారి, అన్నూరి దేవి, యార్డు డైరెక్టర్, కోటిపల్లి మాణిక్యాలరావు, హెచ్ఎం రెహమాన్, అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు, తెంపల్లి దుర్గారావు, తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

'మిలియన్ మార్చ్' గోడపత్రికల ఆవిష్కరణ

తాడేపల్లి: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం సెప్టెంబర్ ఒకటిన తలపెట్టిన మిలియన్ మార్చ్ గోడపత్రికలను బుధవారం మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవో జ్యోతికిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో జ్యోతికిరణ్ మాట్లాడుతూ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్టీయూ రాష్ట్ర నాయకులు మరియదాసు సీపీఎస్ అసోసియేషన్ నాయకులు బి.రామయ్య, ఎం.నాగరాజు, ఎ.అరుణకుమార్, సీహెచ్ రమేష్, ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు పాల్గొన్నారు.



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కమిషనర్ శివారెడ్డి తదితరులు

తాడేపల్లి మున్సిపల్ కార్యాలయంలో..

తాడేపల్లి టౌన్: సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్ గోడ పత్రికలను మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం మంగళగిరి, తాడేపల్లి డివిజన్ అధ్యక్షులు జీఎస్ ప్రకాష్ మాట్లాడుతూ మిలియన్ మార్చ్‌లో ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, సీపీఎస్ నేతలు విజయ్‌కుమార్, శివరామకృష్ణ, వెంకటరెడ్డి, హిమబిందు, చెన్నై కుమారి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఊర్వశి	ఆనందో బ్రహ్మ
గోపాలకృష్ణ	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు.. నేనే మంత్రి
విజయ	జయజానకి నాయక

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411231

చవితి ఉత్సవాల్లో నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించం : డీఎస్పీ

మంగళగిరి టౌన్: వినాయక చవితి ఉత్సవాలలో పోలీసు శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నార్త్ సబ్‌డివిజన్ డీఎస్పీ గోగినేని రామాంజనేయులు హెచ్చరించారు. మంగళగిరి మెయిన్ బజారులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం సాయంత్రం ఉత్సవాల నిర్వహణపై కమిటీ ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు కరపత్రాల ద్వారా ముద్రించిన 23 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అన్ని మతాలను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని, ఉత్సవాలను భక్తిపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా జరుపుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏవిధమైన వివాదాలు, అల్లర్లు జరిగినా అందుకు కమిటీనే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి విగ్రహానికి పోలీసుల వద్ద అనుమతి తీసుకోవాలని, ఊరేగింపు సందర్భంగా బాణాసంచా పేలుళ్ల నిషిద్ధమని చెప్పారు. విగ్రహ పందిళ్ల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. ఊరేగింపు సందర్భంగా ఇతర మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలు వచ్చినప్పుడు సంయమనం పాటించి సోదర భావాన్ని చాటాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. సమావేశంలో పట్టణ ప్రణాళికా విభాగం అధికారి మల్లికార్జునరావు, అర్బన్ సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐలు బాలకృష్ణ, వినోద్‌కుమార్, బాలగణపతి ఉత్సవ సేవా సంఘం శాశ్వత కన్వీనరు మునగపాటి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు డోకిపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజనేయులు

పాలనాదక్షుడు టంగుటూరి ప్రకాశం పంతులు

మంగళగిరి టౌన్: టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప పరిపాలనాదక్షుడని, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. టంగుటూరి జయంతి సందర్భంగా మంగళగిరి పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రకాశం పంతులు సేవలను పలువురు కొనియాడారు. కమిషనర్ ఎన్‌వీ నాగేశ్వరరావు, వైస్‌చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, కౌన్సిలర్లు గోలి నాగశ్రీనివాసరావు, రంగిశెట్టి నరేంద్ర, ఉయ్యాల సత్యనారాయణ, జంజనం శ్రీనివాసరావు, మన్నెం రమేష్, మంద్రు రాము, గోవాడ రవి పాల్గొన్నారు.


టంగుటూరికి నివాళులు అర్పిస్తున్న చైర్మన్, కమిషనరు

రాజకీయాలకు జగన్ అనర్హుడు : టీడీపీ

మంగళగిరి: నేరపూరిత ఆలోచనలు, నేర చరిత్ర కలిగిన జగన్ వంటి వ్యక్తి రాజకీయాలకు అర్హుడు కాడని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి అన్నారు. తన కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో విచక్షణ కోల్పోయి మాట్లాడిన జగన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్‌పై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు అభ్యర్థించినా ఈసీ భన్వర్‌లాల్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి వల్లభనేని సాయిప్రసాద్, జడ్పీటీసీ ఆకుల జయసత్య, ఆరుద్ర భూలక్ష్మి, టీడీపీ నాయకులు గుత్తికొండ ధనుంజయరావు, రేఖా సుధాకర్‌గౌడ్, మునగపాటి మారుతీరావు, జవ్వాది కిరణ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలలకు పుస్తకాలు, పండ్లు పంపిణీ

తాడేపల్లి: కేఎల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ ఆధ్వర్యంలో ఈసీఎం విద్యార్థినీ, విద్యార్థులు మంగళగిరి షారోను ఆశ్రమంలోని పిల్లలకు పుస్తకాలు, పెన్సిళ్లు, పండ్లు, ఇతర సామగ్రిని అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హ బీబుల్లాఖాన్, కె.రవీంద్రనాథ్, శుభాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



చంద్రమోహనరెడ్డి సేవలు చిరస్మరణీయం

తాడేపల్లి: తాడేపల్లి అభివృద్ధికి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి చంద్రమోహనరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి అన్నారు. బుధవారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ నాయకులు భీమవరపు సాంబిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రమోహనరెడ్డి 3వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు సింకా గంగాధర్‌రావు, చిట్టిమళ్ల స్నేహసంధ్య, మేకా పావని, కోడిపిల్లల లక్ష్మి, వైసీపీ నేతలు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో బళ్లారి రాఘవ జయంత్యుత్సవాలు

తాడేపల్లి: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో బుధవారం ప్రపంచ ప్రఖ్యాత రంగస్థల నటుడు బళ్లారి రాఘవ 137వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హాబీక్లబ్స్‌లోని అభినయ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోఆర్డినేటరు ముదిగొండ జ్యోతి, ప్రొఫెసర్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్.శుభాకర్‌రాజు రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శుభాకర్‌రాజు మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన వ్యక్తి బళ్లారి రాఘవ అని, నేటి యువ నటీనటులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభినయ అధ్యాపకులు వి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పత్రసమర్పణ పోటీ నిర్వహించారు.



ఆటోలు, బైక్‌లకు హైవేపై నో ఎంట్రీ

మంగళగిరి రూరల్ : ఆటోలు, టూవీలర్స్ హైవేపై వెళ్లరాదంటూ నిబంధనల బోర్డులను ఏర్పాటు చేశారు. మండలంలోని చినకాకాని వద్ద సర్వీస్ రోడ్ నుంచి హైవేపైకి వెళ్లే ప్రాంతంలో నూతనంగా నిబంధనల బోర్డులను మంగళగిరి రూరల్ పోలీసులు బుధవారం ఏర్పాటు చేశారు. నిబంధనలు ఉల్లంఘించి హైవే మీదకు వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై వాసు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : జడ్పీటీసీ

మంగళగిరి రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించినప్పుడే కాలుష్య నివారణ సాధ్యమని మంగళగిరి జడ్పీటీసీ ఆకుల జయసత్య చెప్పారు. మండలంలోని చినకాకానిలో బుధవారం జిల్లా గ్రామాణాభివృద్ధి సంస్థ - వెలుగు ఆధ్వర్యంలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పంచాయతీ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఐ ఆస్పత్రి వెనుక రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జయసత్య మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలను పెంచి వాటిని పరిరక్షించే భాధ్యతను చేపట్టే డ్వాక్రా మహిళలకు నెలకు 2 వేల రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. మొక్కల సంరక్షణకు ఉడా ఎస్టేట్ వారు ట్రీ గార్డులను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ నరసింహారావు, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బొర్రా మల్లికార్జునరావు, ఉమా ఎస్టేట్ ఎండీ జి.శ్రీధర్‌రెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చినకాకానిలో మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ జయసత్య

చినకాకానిలో రైతుసేవలో రెవెన్యూ..

మంగళగిరి రూరల్: రైతులు పాత పాసు పుస్తకాల స్థానంలో ఈపాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దారు విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని చినకాకానిలో బుధవారం జరిగిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఆన్‌లైన్‌లో పొలం కొలతలు సరిగ్గా లేవని, వాటిని సరిచేయాలని రైతులు అర్జీలను అందజేశారు. ఈపాసు పుస్తకాల కోసం అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వృద్ధుడి మిస్సింగ్

మంగళగిరి రూరల్: మండలంలోని కురగల్లు గ్రామానికి చెందిన తాడిబోయిన శివయ్య (60) ఈ నెల 19వ తేదీ నుంచి కనిపించడంలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆచూకి తెలిసిన వారు రూరల్ పోలీసుస్టేషన్‌కు కానీ, 8247272355, 984862553 నెంబర్లలో సంప్రదించాలని కోరారు


శివయ్య (60)

ఇకపై ఈ-చలానా

● మంగళగిరిలో ప్రారంభించిన పోలీసు అధికారులు

మంగళగిరి టౌన్: పోలీసులు వాహనాలు తనిఖీ చేసే సందర్భంలో అపరాధ రుసుం వసూలు చేసేందుకు ఇకపై ఈ-చలానా విధానాన్ని అవలంబించనున్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి మంగళగిరి పట్టణ పరిధిలో అర్బన్ సీఐ బొప్పన బ్రహ్మయ్య ఈ-చలానా విధానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక పాతబస్టాండు సెంటరులో సీఐతోపాటు ఎస్ఐ బాలకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ జిలానీబాషాలు వాహనాలను తనిఖీ చేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు లేని వారిపై కేసులు నమోదు చేశారు. నిబంధనలు అతిక్రమించిన వాహనచోదకుడి ఫొటో, అతని వాహనం ఫొటో మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి చలానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈ-చలానా విధానం గురించి సీఐ బ్రహ్మయ్య వివరించారు. ఒకే వ్యక్తి పలుమార్లు పట్టుబడితే అతనికి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేసే అవకాశం కూడా ఉంటుందన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి ఈ-చలానా అందజేస్తామన్నారు. చలానా తీసుకున్న వారు మరుసటి రోజు మీసేవలో నగదు చెల్లించాల్సి ఉంటుందని, లేకుంటే రోజుల వ్యవధిలో ఇంటికి నోటీసులు వస్తాయన్నారు. తక్షణమే అపరాధ రుసుం చెల్లించేందుకు స్వైపింగ్ మెషీన్‌ను కూడా అందుబాటులో ఉంచడం విశేషం!


ఈ-చలానా అందజేస్తున్న సీఐ బ్రహ్మయ్య

భారీగా పామాయిల్ నిల్వలు స్వాధీనం

ఆటోనగర్ పరిసరాల్లో డీఎస్‌వో దాడులు

ఆంధ్రజ్యోతి -గుంటూరు: విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా సరఫరాల అధికారి ఈ చిట్టిబాబు నేతృత్వంలో బుధవారం ఆ శాఖ అధికారులు ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో దాడులు నిర్వహించి భారీగా పామాయిల్ నిల్వలు స్వాధీనం చేసుకొన్నారు. అనుమతి లేకుండా 13 వేల లీటర్ల పామాయిల్‌ని నిల్వ చేశారని గుర్తించారు. ట్యాంకుల్లోకి నింపి నగరంలోని ఆయిల్ దుకాణాలకు సరఫరా చేసి ప్రజలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఏఎస్‌వో విలియమ్స్, సీఎస్‌డీటీలు ఫణికుమార్, సాంబశివరావు, సహాయకుడు రమేష్ దాడులలో పాల్గొన్నారు.

20 వంటగ్యాస్ సిలిండర్లు స్వాధీనం

నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులు నిర్వహించి 20 వంట గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీస్టాల్స్‌లో వినియోగిస్తున్న వంటగ్యాస్ సిలిండర్లను సీజ్ చేసి 6ఏ కేసులు నమోదు చేశారు.

టిప్పర్ ఢీకొని ఇద్దరి దుర్మరణం

ప్రత్తిపాడు: అతివేగంగా వస్తున్న టిప్పర్ ఓ బైకును ఢీకొని ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన మండల పరిధిలోని ప్రత్తిపాడు సమీపంలో బుధవారం జరిగింది. ప్రత్తిపాడు మండలం గనికపూడి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ నిరీక్షణరావు (35), నీలం రమేష్ (33) ప్రత్తిపాడు నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. జాతీయ రహదారి నుంచి గొట్టిపాడు మీదుగా ప్రత్తిపాడు వైపు డస్ట్ లోడుతో వస్తున్న టిప్పర్ వేగంగా వస్తూ వీరి బైకును ఢీకొంది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసుకున్న చేబ్రోలు సీఐ రవికుమార్, ప్రత్తిపాడు ఎస్ ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న మృతుల బంధువులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టంకు మృతదేహాలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించిన పోలీసులను స్థానికులు అడ్డుకున్నారు. టిప్పర్ యజమానుల నుంచి తమకు న్యాయం జరిగిన తరువాతనే మృతదేహాలను తరలించాలని వారు పట్టుబట్టారు.

పొగాకు ఉత్పత్తి లక్ష్యం 136 మిలియన్ కిలోలు



సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్ వెంకటేష్, ఎంపీలు జయదేవ్, గంగరాజు తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఈ ఏడాది రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తిని ఆరు మిలియన్ కిలోల పెంచుతూ బోర్డు తీర్మానం చేసింది. గత ఏడాది 130 మిలియన్ కిలోల పొగాకు పండించాలని బోర్డు ఆదేశించింది. ఈ ఏడాది 136 మిలియన్ కిలోలు పండించడానికి ఆంధ్రప్రదేశ్‌లో అనుమతి ఇస్తూ తీర్మానం చేశారు. హైదరాబాద్‌లో బుధవారం బోర్డు ఛైర్మన్ టి వెంకటేష్ అధ్యక్షతన పాలక వర్గ సమావేశం జరిగింది. ఎన్‌ఎల్‌ఎస్, ఎస్ఎల్‌ఎస్ ప్రాంతాలలో 46 మిలియన్ కిలోల చొప్పున, ఎస్‌బీఎస్ ప్రాంతంలో 40 మిలియన్ కిలోలు, ఎన్‌బి ప్రాంతంలో 4 మిలియన్ కిలోలు పొగాకు ఉత్పత్తి లక్ష్యంగా ఖరారు చేశారు. కాగా, అంతర్జాతీయ మార్కెట్‌లో పొగాకు ఎగుమతులను పెంచాలని ఇండియన్ టుబాకో అసోసియేషన్ (ఐటీఏ) అధ్యక్షుడు మిట్టపల్లి ఉమామహేశ్వరరావు కోరారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎగుమతులు పెంచడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామని బోర్డు మెంబర్లు అయిన ఎంపీలు గల్లా జయదేవ్ (గుంటూరు), గోకరాజు గంగరాజు (నర్సాపురం) అన్నారు. బోర్డు వైస్ ఛైర్మన్ బసవరాజప్ప, పాలకవర్గ సభ్యులు బాలినేని సీతయ్య, మిశ్రా, కిరణ్ కుమార్, సత్యనారాయణ మాట్లాడుతూ రైతులపై జరిమానాలు తగ్గించాలన్నారు.

వరి, మిరప సాగుపై రైతులకు 27న శిక్షణ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ప్రకృతి వ్యవసాయ విధానంలో వరి, మిరప సాగుపై రైతులకు ఈ నెల 27వ తేదీ ఆదివారం శిక్షణ ఇస్తున్నట్లు రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. శిక్షణలో పాల్గొనాలనుకునే రైతులు 0863 - 2286255, 9705383666, 9676797777 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

అమల్లోకి... ఈ-చలాన్

ప్రారంభించిన అర్బన్ ఎస్పీ

గుంటూరు: నిబంధనలు ఉల్లంఘించే నగర వాహన చోదకులకు ఇక నుంచి జరిమానా రశీదులు ఉండవు. నేరుగా ఆన్‌లైన్‌లోనే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. హిందూ కళాశాల సమీపంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద బుధవారం అర్బన్ ఎస్పీ విజయరావు ఈ - చలాన్ విధానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పోలీస్ అధికారులందరికీ ట్యాబ్, బ్లూటూత్ ప్రింటర్, స్వైపింగ్ మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారు అక్కడికక్కడే స్వైపింగ్ మిషన్ ద్వారా జరిమానా చెల్లించవచ్చన్నారు. లేకుంటే మీసేవా ద్వారానైనా చెల్లించవచ్చన్నారు. దీనికి సంబంధించి వాహన యజమాని, డ్రైవర్‌కు ఎస్‌ఎంఎస్ ద్వారా సమాచారం పంపడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఆపకుండా వెళితే పోలీస్ అధికారులు తమ ట్యాబ్ ద్వారా ఫొటోలు తీస్తారన్నారు. ఆయా నంబర్లను నమోదు చేసుకుని సంబంధిత వాహన యజమానికి 15 రోజుల్లోగా పోస్టు ద్వారా నోటీసు పంపడం జరుగుతుందన్నారు. తనిఖీల సమయంలో ట్యాబ్‌లో వాహన నంబరు నమోదు చేయగానే అప్పటి వరకు ఎన్ని చలానాలు నమోదైంది.. ఎంత చెల్లించింది.. ఎంత బకాయి ఉంది వివరాలన్నీ కనిపిస్తాయన్నారు. ఎక్కువ మొత్తం చెల్లించకుంటే అక్కడికక్కడే ఆ మొత్తం వసూలు చేస్తారన్నారు. అర్బన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లకు, ట్రాఫిక్ పాయింట్లకు ఈ పరికరాలు అందించారని, అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అంతేకాక వీటి వల్ల దొంగ వాహనాలను కూడా గుర్తించడం సులువవుతుందన్నారు. సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన డేటా ఇవాల్వ్ సంస్థ నిర్వాహకుడు చింతా అనీల్ మాట్లాడుతూ ఆర్‌టీఐ నుంచి వాహనాల వివరాల డేటాను, సీసీటీఎంఎస్ ద్వారా చోరీ వాహనాల నంబర్లను తెప్పించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అడ్మిన్ అదనపు ఎస్పీ వైటీ నాయుడు, అర్బన్ సీసీఎస్ అదనపు ఎస్పీ బీపీ తిరుపాల్, ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్ పాపారావు, వెస్ట్ డీఎస్పీ సరిత, సీసీఎస్ డీఎస్పీలు శ్రీనివాస్, మల్లికార్జునరావు, సీఐలు చిట్టెం కోటేశ్వరరావు, శివప్రసాద్, శ్రీకాంత్‌బాబు, తిరుమలరావు, బాలసుందరరావు, వేమారెడ్డి, వంశీధర్, రవిబాబు, బాలాజీ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణం ఇస్తానంటూ మహిళపై అత్యాచారయత్నం

గుంటూరు: రుణం ఇస్తానంటూ అత్యాచారానికి యత్నించిన ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదైంది. అమరావతి రోడ్డులోని కొండయ్యకాలనీకి చెందిన ఓ మహిళ ఆర్‌టీసీ గుంటూరు-2 డిపోలో కండక్టర్‌గా పని చేస్తుంది. అరండల్‌పేట 16/3లో గల ఘట్టమనేని ఫైనాన్స్ కార్యాలయంలో రుణం ఇస్తానని నాగేశ్వరరావు వారం రోజులు తిప్పుకున్నాడు. ఈ నెల 20 మధ్యాహ్నం ఆధార్ కార్డు, ఎటియం, తీసుకుని కార్యాలయానికి రమ్మని పిలిచి ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుమేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరి చూపు ఆ అధికారి వైపే

- జీజీహెచ్‌లో సంచలనంగా మారిన ఆంధ్రజ్యోతి కథనం
- విచారణ కమిటీ నియామకం

గుంటూరు(సంగడిగుంట): గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ అధికారి ప్రవర్తనపై 'స్థానం ఉన్నతం... బుద్ధి నీచం' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం జీజీహెచ్‌లో కలకలం రేపింది. అయితే ఆ అధికారి గత ప్రవర్తన గురించి తెలిసిన వారు, వారం రోజులుగా ఆసుపత్రిలో పరిణామాలు గమనిస్తున్న వారు అందరూ ఆ అధికారినే అనుమానించారు. గతంలో కూడా అతడి ప్రవర్తన ఇదే విధంగా ఉండేదనీ, జీజీహెచ్‌కు వచ్చినా మారలేదనీ, గతంలో తాము హెచ్చరించినా పట్టించుకోలేదనీ పలువురు వ్యాఖ్యానించారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి ఆధారాలు లభిస్తే ఎటువంటి చర్యలకైనా వెనుకాడవద్దని సూపరింటెండెంట్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలిసింది. రెండు రోజులుగా అంతర్గత విచారణ చేస్తున్న సూపరింటెండెంట్ విషయం బయటకు వచ్చే సరికి వేగంగా విచారణ నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. లైంగిక వేధింపుల కమిటీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరమ్మ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీ పని ప్రారంభించింది. సీఎంవోలను పిలిపించి అసభ్యంగా ప్రవర్తించిన అధికారి ఎవరని సమాచారం సేకరించినట్లు తెలిసింది. గురువారం పూర్తి స్థాయి విచారణ నిర్వహిస్తూ బాధితులందరినీ విచారణకు హాజరు కావాలని సమాచారం ఇచ్చారు.

ఆంధ్రకేసరి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- జయంతి సభలో కలెక్టర్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ తదితరులు

గుంటూరు (పాతగుంటూరు): దేశ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన కృషి, త్యాగాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. బుధవారం రెవెన్యూ కళ్యాణ మండపంలో ఆంధ్రకేసరి జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నేటి విద్యార్థులు స్వాతంత్ర్య సమరంలో పోరాడిన మహనీయుల జీవితాలను తెలుసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం, దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులని అన్నారు. గుంటూరులో ఖాళీ ప్రదేశాన్ని గుర్తించి ప్రకాశం పేరున పార్కుగా అభివృద్ధి చేయాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ జేఆర్ పుష్పరాజ్, శాసనమండలి సభ్యుడు ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీకెదురుగా గుండె చూపి, ఆంధ్రకేసరి అని పేరు పొందిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలుత టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివరామకృష్ణయ్య, ట్రైనీ కలెక్టర్ స్వప్నిక్ దినకర్, ఆంధ్రకేసరి విజ్ఞాన వేదిక వ్యవస్థాపక కార్యదర్శి జి.సోమశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారి కె.నాగబాబు, ఆర్‌డీవో శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

తెలుగువారి ధైర్య సాహసాలకు ప్రతీక టంగుటూరి

ఆంధ్రజ్యోతి-గుంటూరు: తెలుగువారి ధైర్య సాహసాలకు ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు అని మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. బుధవారం మిర్చియార్డు పరిపాలన భవనంలో ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతికి కృషి చేసిన ప్రకాశం పంతులును ఆంధ్రుడు స్మరించుకోవాలన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నడిచి వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్, మిర్చియార్డు వైస్ ఛైర్మన్ కొత్తూరి వెంకట్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బోర్ల నోళ్లు మూయించకపోతే సస్పెన్షనే

- ఈవోపీఆర్‌డీలకు డీపీవో హెచ్చరిక

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

జిల్లావ్యాప్తంగా నీళ్లు లేని బోరు బావులను వెంటనే మూసివేయించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) డాక్టర్ జె అరుణ హెచ్చరించారు. వినుకొండ సంఘటన తరువాత జిల్లావ్యాప్తంగా బోరు బావులపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ, రెవిన్యూ కార్యదర్శుల ద్వారా బోరు బావుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న బోరు బావులు మూయించకపోతే దానికి సంబంధించిన ఈవోపీఆర్‌డీలను సస్పెండ్ చేస్తామన్నారు. గుంటూరు మండల కార్యాలయంలో బుధవారం జిల్లా స్థాయిలో ఈవోపీఆర్‌డీలతో వివిధ అంశాలపై అరుణ సమీక్షించారు. సమావేశానికి గుంటూరు డీఎల్‌పీవో సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

డీపీవో డాక్టర్ అరుణ ప్రసంగిస్తూ క్షేత్ర స్థాయిలో అన్ని గ్రామాల్లో ఇంటి నెంబర్లవారీగా సర్వే జరుగుతున్నట్లు చెప్పారు. నెలాఖరుకు సర్వే పూర్తి కావాలన్నారు. సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పారిశుద్ధ్యం, సైడ్ డ్రెయిన్ల క్లీనింగ్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంటి పన్నులు నూటికి నూరు శాతం వసూలు కావాలన్నారు. చంద్రన్న బీమాలో చనిపోయిన వారిని మరణ ధ్రువీకరణ పత్రాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆమె చెప్పారు. క్లస్టర్ల వారీగా పంచాయతీల్లో బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలనీ, పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్‌డీలు టూర్ డైరీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలనీ స్పష్టంచేశారు. జడ్పీ నుంచి కలెక్టర్ ద్వారా వచ్చే గ్రీవెన్స్, ప్రజా ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారుల నుంచి వచ్చే గ్రీవెన్స్ పిటీషన్లపై దృష్టిపెట్టి వాటిని పరిష్కరించాలని డీపీవో ఆదేశించారు. డీఎల్‌పీవోలు సుబ్రహ్మణ్యం (గుంటూరు), కృష్ణ మోహన్ (నరసరావుపేట), లక్ష్మణరావు (తెనాలి) వివిధ అంశాలను ఈ సందర్భంగా డీపీవో దృష్టికి తెచ్చారు. బోరు బావులను వెంటనే పూడ్చివేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

పేజీల కొద్దీ.. అవసరమా?



- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ విధానానికి చెల్లు పలుకుదామని ఆ శాఖ సమాలోచన
- సింగిల్ సర్టిఫికెట్ ఇవ్వాలన్న భావన
- జిల్లా, రాష్ట్ర అధికారుల అభిప్రాయమూ అదే!
- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటంలో మీమాంస

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): పేజీల కొద్దీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అవసరమా? చట్టాల ఉపోద్ఘాతాలను ఉదహరిస్తూ పుంఖాను పుంఖాలుగా పేజీలతో కూడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్‌కు చెక్ పెడదామన్న ఆలోచనను రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ల నుంచి జిల్లా రిజిస్ట్రార్ల వరకు ఇదే ఆలోచనలో ఉన్నారు. విజయవాడలోని రాష్ట్రస్థాయి అధికారుల ఆలోచన కూడా ఇంచుమించు ఇదేవిధంగా ఉంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సింగిల్ పేజీలో ఓ ధ్రువపత్రం మాదిరిగా సరళీకృతం చేసి ఇవ్వటం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు భావిస్తున్నారు. తమ ఆలోచనలను మాత్రం గడప దాటనీయటం లేదు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే సాహసం చేయలేకపోతున్నారు. దస్తావేజులు అంటే స్టాంపు పేపర్లతో కూడుకుని ఒక సెట్ మాదిరిగా ఉంటేనే ప్రజలు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారని, వీటిని కాదని సింగిల్ పేజీ సర్టిఫికెట్ ఇవ్వాలన్న ప్రతిపాదనకు ప్రజల నుంచి ఎలాంటి వ్యతిరేకత వస్తుందో అన్న భావనలో ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తమ ఆలోచనను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే సాహసం చేయలేకపోతున్నారు. గత ఆరు నెలలుగా రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల సమావేశాల్లో ఈ అంశం దాదాపుగా ఉన్నతాధికారులు, అధికారుల మధ్య ప్రస్తావనకు వస్తూనే ఉంది. ఆచరణలోకి తీసుకు రావడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల ఆలోచన చూస్తే ఒకరకంగా ప్రయోజనకరంగానే కనిపిస్తోంది. స్టాంపుపేపర్లతో కూడిన డాక్యుమెంట్లను సింగిల్ సర్టిఫికెట్‌గా మార్చటానికి చట్టబద్ధంగా అవకాశాలు ఎలా ఉంటాయన్నదే ప్రశ్నగా ఉంది. రిజిస్ట్రేషన్ అధికారులు మాత్రం ఇదేమంత పెద్ద సమస్యేమీ కాదని చట్టబద్ధంగానే చేయవచ్చని చెబుతున్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా సింహభాగం ఆస్తుల క్రయవిక్రయాల(సేల్‌డీడ్ల)కు సంబంధించి ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ప్రతి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను చూసినా కనీసం డజనుకు పైగా... పాతిక పేపర్ల వరకూ ఉంటుంది. ఆస్తుల విక్రయదారుల అనువంశికతమూలాలను బట్టి పేజీల సంఖ్య పెరుగుతూ, తగ్గుతూ వస్తుంటుంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను ఎవరైనా చేసుకోవచ్చు. కానీ, వీటిని ఏవిధంగా రాయాలో తెలియక దస్తావేజు లేఖరుల మీదనే ప్రజలు ఆధారపడుతున్నారు. దస్తావేజు లేఖరులు డబ్బులు ఎక్కువగా సంపాదించటానికి అవసరం ఉన్నా లేకపోయినా.. పుంఖాల కొద్దీ డాక్యుమెంట్లను ఉపయోగిస్తారు. వీటిని తీసుకువెళ్ళి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవటం వల్ల యథాతథంగా డాక్యుమెంట్లను తయారు చేయాల్సివస్తోంది. రిజిస్ట్రేషన్ శాఖలో అన్ని పేజీలను కంప్యూటర్‌లోకి అప్‌లోడ్ చేయటం కష్టంగా ఉంటోంది. సర్వర్‌పై మోయలేని భారం పడుతోంది. ఇటీవల కాలంలో తరచూ సర్వర్‌లు మొరాయించటం వల్ల రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు కూడా ఇబ్బందిగా ఉంటోంది. పైగా ఇవే డాక్యుమెంట్లను ప్రింట్‌చేసి ఇవ్వటం కూడా రిజిస్ట్రేషన్ శాఖకు పనిభారంగా మారుతోంది. ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఎవరి డాక్యుమెంట్‌ను వారే చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఇది చాలా తేలిగ్గా ఉంటుంది. ఎవరైనా దీనిని తేలిగ్గా చేసుకునే అవకాశం ఉంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌కు లాగిన్ అయితే 'ప్రిపేర్ యువర్ ఓన్ డాక్యుమెంట్' అన్న ఆప్షన్ ఉంది. దీనిని క్లిక్‌చేసి మీ ఆధార్ నెంబర్‌ను ఎంటర్‌చేసి, అందులో ఉన్న ఆప్షన్స్‌ను పూర్తిచేస్తే డాక్యుమెంట్ రెడీ అవుతుంది. అమ్మేవారు, కొనేవారు ఇదే పద్ధతిని అవలంబిస్తే పట్టుమని పది నిమిషాల్లో డాక్యుమెంట్ పూర్తిచేయవచ్చు. దీనికి రాసేదేమీ ఉండదు. కంప్యూటర్‌లో ఏమి వివరాలు అడిగితే వాటిని ఎంటర్ చేస్తే సరిపోతుంది. ఈ విధానాన్ని ఇప్పటి వరకు ఎవరూ పెద్దగా ఉపయోగించుకున్నది లేదు. ఇప్పటికీ డాక్యుమెంట్ రైటర్లే కీలకపాత్ర పోషిస్తున్నారు.

సేల్ డీడ్ల తర్వాత గిఫ్ట్‌డీడ్స్, పార్టిషన్ డీడ్స్, అగ్రిమెంట్- లీజ్ డీడ్స్ వంటివి జరుగుతుంటాయి. వీటి విషయంలో మరీ ఎక్కువగా దస్తావేజులు ఉంటున్నాయి. ఉదాహరణకు 'అగ్రిమెంట్ - లీజ్ డీడ్స్' విషయానికి వద్దాం. ఒక కంపెనీ లీజుకు ఇవ్వటం, అద్దెకు ఇవ్వటానికి సంబంధించి 50 పేజీలకు పైగా దస్తావేజులు తయారుచేయిస్తున్నారు. కంపెనీ చట్టాలు, లీజు చట్టాలు వగైరావన్నీ ఉపోద్ఘాతాలతో సహా వివరిస్తూ ... పేజీల కొద్దీ డాక్యుమెంట్లను తయారుచేయిస్తున్నారు. అగ్రిమెంట్ పటిష్టంగా ఉండాలంటే చట్టాల ఉదాహరణలతో కూడిన పేజీలు ఎక్కువగా ఉండాలన్నది డీడ్స్ చేయించుకునే వారి ఆలోచనగా ఉంటుంది. వాస్తవానికి ఇలాంటి డీడ్లకు ఫలానా చట్టానికి సంబంధించిన నిబంధనల ప్రకారం అంటే సరిపోతుంది. ఆ ఉపోద్ఘాతాన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో పొందుపరచటం వల్ల ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండదు.



సన్మాన కార్యక్రమ సమన్వయకర్తగా ఆనందబాబు

- మంత్రి కామినేనితో కలిసి ఏర్పాట్లు పరిశీలన

తుళ్లూరు: ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని రాష్ట్రప్రభుత్వం వెలగపూడి సచివాలయం వద్ద ఈ నెల 26 సన్మానించనున్న విషయం విదితమే. సన్మాన కార్యక్రమ సమన్వయకర్తగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబును ప్రభుత్వం నియమించింది. ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సన్మాన కార్యక్రమానికి ఐదు వేల మంది ప్రజలు హాజరవుతారని ఏర్పాట్లు చేస్తున్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. బుధవారం మంత్రులు నక్కా ఆనందబాబు, కామినేని శ్రీనివాస్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హెలీప్యాడ్ ప్రాంతంలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

తెనాలి రూరల్: ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈ నెల 26న తెనాలి రానున్న సందర్భంగా స్థానిక మార్కెట్‌యార్డులో హెలీప్యాడ్ ఏర్పాటుచేస్తున్న ప్రాంతంలో బుధవారం బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు. మార్కెట్‌యార్డులో రెండు హెలిప్యాడ్‌లు సిద్ధంచేస్తున్న ప్రాంతంలో డాగ్‌స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది నిశితంగా తనిఖీలు నిర్వహించారు. హెలిప్యాడ్ ఏర్పాటుచేసే ప్రాంతాలను ఆర్‌అండ్‌బీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కంకర, చిప్స్ కొలత ప్రకారం హెలీప్యాడ్‌లు ఏర్పాటుచేస్తున్నారు. వాటర్ ట్యాంకర్లతో చిప్స్‌పై నీళ్లు చల్లి రోడ్డు రోలర్ తిప్పుతున్నారు. మార్కెట్‌యార్డు ప్రాంగణం అంతా పొక్లెయిన్‌తో శుభ్రం చేయిస్తున్నారు.చావాస్ గ్రాండ్‌లో జరిగే సభలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననుండడంతో ఆ రోడ్డుకు మహర్దశ పట్టింది. అధికారులు యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేపట్టారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న పనులను తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల, ఎంహెచ్‌వో డాక్టర్ రమణ, పలువురు అధికారులు పరిశీలించారు.


తెనాలిలో హెలిప్యాడ్ ఏర్పాటుచేసే ప్రాంతాన్ని తనిఖీచేస్తున్న బాంబ్ స్క్వాడ్ సిబ్బంది



డీఎంఆర్‌సీతో తెగతెంపులు!

లైట్ రైల్.. సెట్ !!

● డీపీఆర్ రూపకల్పనకు నూతన సంస్థ కోసం టెండర్లు

● నాలుగు నెలలే గడువు

● ప్రస్తుత కారిడార్లతోపాటు పొడిగింపునకు నిర్దేశం

● ఎయిర్ పోర్టు, జక్కంపూడి, కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు..

● ఇండియా, జర్మనీలలో పేపర్ నోటిఫికేషన్

● జర్మనీ ఆర్థిక సంస్థ సహకారంతో ముందుకు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలో మీడియం మెట్రో ప్రాజెక్టు స్థానంలో లైట్ మెట్రో రైల్‌ప్రాజెక్టు వైపు ప్రభుత్వం ఆసక్తి చూపిస్తుండటంతో ఇప్పటివరకు మెట్రో ప్రాజెక్టుకు సలహాదారుగా ఉన్న డిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ)తో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) తెగతెంపులు చేసుకుంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఇతర కన్సల్‌టెంట్‌ను నియమించుకోవటానికి బుధవారం టెండర్లను పిలిచింది. లైట్ రైల్ ప్రాజెక్టును చేపట్టడానికి తక్షణం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)కు రూపకల్పన చేయాల్సి ఉండటంతో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) రంగంలోకి దిగింది. లైట్‌రైల్ ప్రాజెక్టుకు డీపీఆర్ రూపకల్పన చేయటానికి కన్సల్టెన్సీ సంస్థను ఎంపికచేసేందుకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. టెండర్ నోటిఫికేషన్‌ను ఏఎంఆర్‌సీ వెబ్‌పోర్టల్‌లో పొందుపరిచారు. నాలుగురోజుల్లో అధికారికంగా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. విజయవాడ నగరానికి లైట్ రైల్ ప్రాజెక్టును ఎంపిక చేయటంతో మీడియం మెట్రో బాధ్యతల నుంచి వైదొలగటం జరిగింది. మీడియం మెట్రోకు డీపీఆర్‌ను డిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్(డీఎంఆర్‌సీ)రూపొందించింది. లైట్ రైల్‌కు డీపీఆర్‌ను డీఎంఆర్‌సీ కాకుండా మరో సంస్థతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించటంతోనే మళ్లీ కొత్తగా టెండర్లు పిలవాల్సి వచ్చింది.

లైట్ రైల్ ప్రాజెక్టు డీపీఆర్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న కన్సల్‌టెంట్లతో పాటు జర్మనీ దేశంలో కూడా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. లైట్ రైల్ ప్రాజెక్టును జర్మనీ ఆర్థిక సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ సహకారంతో చేపడుతున్న నేపథ్యంలో, ఆ సంస్థ సూచించిన మార్గదర్శకాల ప్రకారమే టెండర్ల ప్రక్రియను రూపొందించింది. ఒకరకంగా ఏఎంఆర్‌సీ గ్లోబల్ టెండర్లను పిలిచింది. ఇంతకుముందు మీడియం మెట్రో ప్రాజెక్టు బందరు, ఏలూరు రోడ్లలో 27 కిలోమీటర్ల పరిధిలో పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు సెంటర్, రైల్వే స్టేషన్ నుంచి నిడమానూరు సెంటర్ వరకు నిర్దేశించిన సంగతి తెలిసిందే. తాజాగా లైట్ రైల్ కారిడార్‌లో ఈ కారిడార్ నిడివి మరింత పెరగబోతోంది. ప్రస్తుత కారిడార్లతోపాటు అంతర్గతంగా ఫీజుబిలిటీ ఉన్న రూట్లకు సంబంధించి కూడా ఏఎంఆర్‌సీ నివేదిక కోరింది. లైట్ రైల్ ప్రాజెక్టును విజయవాడ నుంచి ఎయిర్‌పోర్టు వరకు, అలాగే జక్కంపూడి, కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు లైట్ రైల్ కారిడార్లకు అవకాశం ఉన్న మార్గాలను అధ్యయనంచేసి నివేదిక ఇవ్వాల్సిందిగా కోరింది. మీడియం మెట్రో ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా చేపడుతున్న లైట్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత 27 కిలోమీటర్లే కాకుండా వీటికి క్రాస్ అయ్యేలా కూడా ఫీజిబిలిటీ ఉంటే తగిన ప్రతిపాదనలను అందించాల్సిందిగా సూచించింది. ఎయిర్‌పోర్టు వరకు పొడిగిస్తూ డీపీఆర్ కోరటంతో నిడమానూరు రైతులకు పెద్ద ఊరట లభించినట్టు అవుతుంది. నగర వాయువ్య దిశన ఉన్న జక్కంపూడికి కూడా లైట్‌రైల్ ప్రాజెక్టు కారిడార్‌ను ప్రతిపాదించటంతో ర్యాపిడ్ గ్రోత్ ప్రాంతానికి కనెక్టివిటీ ఇస్తున్నట్టుగా భావించాల్సివస్తోంది. జక్కంపూడిని ఆర్థిక నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాంతానికి మార్గం కల్పించటం విశేషం! తాడేపల్లి సమీపంలోని కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు కారిడార్‌ను పొడిగిస్తూ నివేదిక కోరటం వెనుక చూస్తే.. రానున్న రోజుల్లో అమరావతి రాజధానికి కూడా అనుసంధానం చేసేలా ముందుగానే డీపీఆర్ కోరటం జరిగింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికలో భాగంగా ఫీజుబిలిటీ ఉన్న రోడ్లు, రూట్ అలైన్‌మెంట్స్ , భూ ప్రతిపాదనలు, లైట్ రైల్ స్టేషన్స్, ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్స్, మెయింట్‌నెన్స్ డిపోలు, ప్రభుత్వం ద్వారా సేకరించాల్సిన భూములు, రోలింగ్ స్టాక్‌కు అంచనాలు రూపొందించడం, పర్యావరణ అనుమతులు, సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్, ఫైనాన్షియల్ ఎకనమిక్ వయబిలిటీ (ఎఫ్ఐఆర్ఆర్, ఈఐఆర్ఆర్) వంటివన్నీ కన్సల్‌టెంట్ సంస్థ రూపొందించి అందచేయాల్సి ఉంటుంది.

నాలుగు నెలలే గడువు

డీ పీఆర్ రూపకల్పనకు కన్సల్‌టెంట్ సంస్థకు నాలుగు నెలల స్వల్ప గడువును మాత్రమే ఏఎంఆర్‌సీ నిర్దేశించింది. ఇంకా ఎక్కువ కాలం నిర్దేశిస్తే కాలహరణం జరుగుతుందన్న ఉద్దేశంతో డీ పీఆర్‌కు తక్కువ సమయాన్ని నిర్దేశించింది. డీపీఆర్ చేతికి అందగానే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి .. దానికి ఆమోదముద్ర వేసి వెంటనే ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో టెండర్లను పిలవనుంది.

ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో ప్రాజెక్టు నిర్వహణ

ఇటీవల కేంద్రప్రభుత్వం నూతన మెట్రోపాలసీని రూపొందించింది. ఈ పాలసీలో భాగంగా విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టును కచ్చితంగా పీపీపీ విధానంలో చేపట్టాల్సివుంటుంది. మెట్రో స్థానంలో లైట్‌రైల్ ప్రాజెక్టు వైపు ప్రభుత్వం దృష్టిసారించిన నేపథ్యంలో, ఇది కూడా తక్షణం లాభదాయకత ప్రాజెక్టు కాదు కాబట్టి పీపీపీ విధానంలో ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి ఉండదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇన్నోవేటివ్ పీపీపీకి పచ్చజెండా ఊపింది. ఈ విధానంలో సివిల్ నిర్మాణాలను రాష్ట్రప్రభుత్వం చేపట్టి... ఆపరేషన్స్ నిర్వహణను మాత్రం ప్రైవేటు సంస్థలు చేపట్టే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల ప్రైవేటు సంస్థలు ఆసక్తి చూపిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.



సుబాబుల్ సమస్యలపై అధ్యయనం

● మూడు జిల్లాల రైతులతో స్టడీటూర్

● రాజమండ్రి ఆంధ్రాపేపర్ మిల్స్ సందర్శన

నందిగామ: సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం పరిశ్రమల స్టడీ టూర్ చేపట్టింది. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చొరవతో కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన రైతుప్రతినిధులు, ఏఎంసీ ఛైర్మన్‌లు, అధికారులతో కమిటీని ఏర్పాటుచేసింది. కొనుగోళ్లు మందగించడానికి, కంపెనీలు ధర తగ్గించడానికి గల కారణాలపై అధ్యయనం చేసేందుకు టూర్ ఏర్పాటుచేసింది. విజయవాడ, నెల్లూరు, విశాఖపట్నం జేడీలతో పాటు కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట ఏఎంసీ ఛైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, మల్లెల గాంధీ బుధవారం రాజమండ్రిలోని ఆంధ్రాపేపర్ మిల్స్ (ఏపీపీఎం)ను సందర్శించారు. పరిశ్రమను సందర్శించిన బృందం మెటీరియల్ ఇన్‌చార్జి శ్రీవాత్సవ్‌ను కలసి చర్చలు జరిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కర్ర ఎందుకు కొనుగోలు చేయడం లేదని, ఏపీ ప్రాంతాల నుంచి పరిశ్రమకు కర్ర సరఫరా అవుతుందని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన శ్రీవాత్సవ్ మాట్లాడుతూ, సరఫరా ఎక్కువగా ఉందని, డిమాండ్ తక్కువగా ఉందని చెప్పారు. గతంలో 13పరిశ్రమలు ఉన్నాయని, ప్రస్తుతం మూడు పరిశ్రమలు మాత్రమే పనిచేస్తున్నందున ఈ పరిస్థితి తలెత్తిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులతో సమావేశం ఏర్పాటుచేస్తే తమ బాధలు కూడా చెప్పుకుంటామని ఆయన చెప్పినట్లు తెలిసింది.

డిమాండ్ తగ్గడమే కారణమా?


డిమాండ్ తగ్గి, సప్లై పెరిగిందని పేపర్ కంపెనీలు చెపుతున్న వాదన సమర్థనీయం కాదు. కేవలం ఇటీవల విడుదలైన 143, 410 జీవోలను ఆసరా చేసుకొని పేపర్ కంపెనీలు రైతులతో ఆటలాడుతున్నాయి. విశాఖ, అనకాపల్లి, విజయనగరం ప్రాంతాల నుంచి విచ్చలవిడిగా నరుగుడు కర్రను యార్డులతో సంబంధం లేకుండా, ఎటువంటి సెస్ చెల్లించకుండా కంపెనీలు దిగుమతి చేసుకుంటున్నాయి. ఇటీవల తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపిన పోలవరం ముంపు మండలాలతోపాటు అశ్వారావుపేట తదితర ప్రాంతాల నుంచి వెదురు కర్రను దిగుమతి చేసుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం వల్ల కంపెనీలు సుబాబుల్ రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రభుత్వం వీటిపై నియంత్రణ పెట్టి యార్డుల ద్వారా క్రయవిక్రయాలు జరిపితే కంపెనీలు దారికి వస్తాయి.

పాలకుల్లో సమన్వయ లోపం

సుబాబుల్ క్రయవిక్రయాల విషయంలో ప్రభుత్వంలోని పెద్దల మధ్య సమన్వయం కొరవడింది. ప్రతిపక్షంలో ఉన్న నాటి నుంచి ప్రస్తుత మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఒంటిరి పోరాటం చేస్తున్నారు. ప్రస్తుతం కూడా ఆయన పరిస్థితి అదే తీరున ఉంది. సుబాబుల్ రైతుల కష్టాల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న ఆయన పలుమార్లు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ఆయన చేపట్టిన చర్యలకు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు సహకారం ఇవ్వడం లేదు. స్థానిక వ్యాపారులు, కంపెనీల ఒత్తిడిమేరకు ఆ జిల్లాల ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. వారి ఒత్తిడి వల్లనే జీవో నెంబర్ 143, 410 విడుదలైనట్లు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులంతా ఒక్కతాటిపైకి వచ్చి సుబాబుల్ రైతులకు అండగా నిలవాల్సి ఉంది.

కంపెనీలకు తప్పదు భారీ మూల్యం

గతంలో దళారుల సహకారంతో సుబాబుల్ రైతులను పేపర్ కంపెనీలు దారుణంగా దోచుకున్నాయి. విసుగు చెందిన రైతులు పంటసాగును నిలిపివేశారు. దీంతో పేపర్ కంపెనీలకు ముడిసరుకు కొరత ఏర్పడడంతో ధర గణనీయంగా పెంచాల్సి వచ్చింది. టన్ను రూ.1600 ఉన్న ధర ఒక్కసారిగా రూ.4400 చేరింది. ప్రస్తుతం కూడా కంపెనీలు డిమాండ్, సప్లై పేరుతో కొత్త నాటకాలకు తెరతీసింది. తిరిగి రైతులు విసుగుచెందే పరిస్థితి దాపురించింది. తిరిగి సాగు నిలిపివేస్తే కంపెనీలు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదు. కంపెనీలు కూడా సానుకూల దృక్పథంతో ఆలోచించి రైతులకు గిట్టుబాటు ధర అందిస్తే ఇటు రైతులు, అటు పరిశ్రమలు ఇబ్బంది పడకుండా ఉంటాయి.



ఏపీపీఎం కంపెనీ మేనేజర్‌తో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రతినిధులు

సవాళ్లు ఎదుర్కొనే నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

● నగరపాలకసంస్థ కమిషనర్ అనురాధ ●విజ్ఞాన్ నిరులలో ఫ్రెషర్స్ డే వేడుకలు



మిస్ ఫ్రెషర్‌గా ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న కమిషనర్, ఏఎస్పీ

గుంటూరు (విద్య): విద్యార్థినులు సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని నగర పాలకసంస్థ కమిషనర్ అనురాధ పేర్కొన్నారు. విజ్ఞాన్ నిరుల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆమె మాట్లాడారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంపికచేసుకుని అత్యున్నతంగా ఎదగాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని ఎన్నటికీ విస్మరించరాదని సూచించారు. అదనపు ఎస్పీ వైటీ నాయుడు ప్రసంగిస్తూ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలపై దృష్టిసారించాలన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ యువత ప్రతి క్షణం ఎంతో విలువైనదిగా భావించాలన్నారు. విజ్ఞాన సముపార్జనే ధ్యేయంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

15 నియోజకవర్గాలకు యూజీడీ పనులు మంజూరు

● ఉపాధి హామీ పథకం కింద అమలు
● 232.60 కిలోమీటర్ల పొడవునా పైపులైన్ల నిర్మాణం
● రూ. 58.03 కోట్లకు పరిపాలన అనుమతులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన యూజీడీ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని పంచాయతీరాజ్ శాఖ కీలక నిర్ణయాన్ని తీసుకొన్నది. మొత్తం మెటీరియల్ కాంపొనెంట్‌ని ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, 14వ ఆర్థిక సంఘం, పంచాయతీరాజ్ శాఖ కన్వర్జెన్స్ ఫండ్స్ నుంచి సమకూర్చనుంది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం నుంచి ఆయా పనులకుగాను రూ.58.03 కోట్లకు పరిపాలన అనుమతులు వెలువడ్డాయి. దీని ఆధారంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ త్వరలోనే సాంకేతిక అనుమతులు మంజూరు చేసి టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

మంగళగిరి నియోజకవర్గంలో పెదవడ్లపూడి గ్రామాన్ని యూజీడీ స్కీంకు ఎంపికచేశారు. ఈగ్రామంలో మొత్తం 15 కిలోమీటర్ల పొడవునా యూజీడీని నిర్మిస్తారు. ఇందుకోసం రూ. 3.75 కోట్లను వెచ్చిస్తారు. పెదకూరపాడులో నియోజకవర్గకేంద్రాన్ని ఎంపికచేశారు. ఇక్కడ కూడా 15 కిలోమీటర్ల పొడవునా యూజీడీని రూ.3.75 కోట్లతో నిర్మిస్తారు. పొన్నూరు నియోజకవర్గంలో చింతలపూడి గ్రామాన్ని ఎంపిక చేశారు. ఇక్కడ 14.40కిలోమీటర్ల పొడవునా రూ. 3.75కోట్లతో యూజీడీ నిర్మాణాన్ని పూర్తిచేస్తారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వెంగళాయపాలెం గ్రామాన్ని ఎంపికచేశారు. ఇక్కడ 15 కి.మీ పొడవునా రూ. 3.75కోట్లతో యూజీడీ నిర్మాణం జరుగుతుంది. సత్తెనపల్లి నియోజకవర్గంలో నందిగామలో 15కి.మీ. పొడవునా రూ.3.75కోట్లతో నిర్మిస్తారు. తాడికొండ నియోజకవర్గంలో ఫిరంగిపురాన్ని యూజీడీకి ఎంపిక చేశారు. ఇక్కడ 15 కి.మీ. పొడవునా రూ. 3.75 కోట్లతో నిర్మిస్తారు. నరసరావుపేట మండలంలోని రావిపాడులో 16 కిలోమీటర్ల పొడవునా రూ. 4కోట్లతో యూజీడీ నిర్మాణం చేపడతారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని గణపవరంలో 15కి.మీ.పొడవునా రూ. 3.75 కోట్లతో యూజీడీని నిర్మిస్తారు. వినుకొండ మండలంలోని కారుమంచిలో 16.20 కి.మీ. పొడవునా రూ.4.05కోట్లతో నిర్మిస్తారు. గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లిలో 24 కిలోమీటర్ల పొడవునా యూజీడీ నిర్మాణం కోసం రూ. 6కోట్లు వెచ్చిస్తారు. మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడిలో 12 కి.మీ. పొడవునా రూ. 3కోట్లు, రేపల్లె నియోజకవర్గంలోని చెరుకుపల్లిలో 15కి.మి. పొడవునా యూజీడీ నిర్మాణానికి రూ. 3.72 కోట్లు, బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెంలో 15 కి.మీ. పొడవునా రూ. 3.74 కోట్లు, తెనాలిలోని కొలకలూరులో 15 కి.మీ పొడవునా రూ. 3.67 కోట్లు, వేమూరులోని కొల్లూరులో 15 కిలోమీటర్ల పొడవునా యూజీడీ నిర్మాణానికి రూ. 3.74 కోట్లు వెచ్చిస్తారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రప్రథమంగా గ్రామీణ ప్రాంతాలకు యూజీడీ మంజూరు చేయడంపై స్థానిక ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. దశలవారీగా అన్ని మండల కేంద్రాలకు దీనిని విస్తరిస్తారు. యూజీడీ వల్ల డ్రైనేజీ సమస్య ఆయా గ్రామాల్లో పూర్తిగా పరిష్కారమవుతుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఆంధ్రజ్యోతి





ఆట పాట.. అదే బాల్యం

చదువు.. చదువు.. చదువు.. ముద్దుముద్దుల ప్రాయం నుంచే బాల్యంపై పుస్తకాల భారం మోపుతున్నాం. ఆట.. పాటల గురించి మరిచిపోయేలా చేస్తున్నాం. గతంలో ఎల్‌కేజీతో బాల్యం చదువుల భారం మోసేది. మరి ఆధునికత పెరిగిన ప్రస్తుత తరుణంలో నర్సరీ పేరిట తెల్లవారిందో లేదో పిల్లల్ని పాఠశాలకు పంపుతున్నాం. మళ్లీ సాయంత్రం ఇంటికి రాగానే ట్యూషన్ పేరిట ఇంటి నుంచి తరిమేస్తున్నాం. ఇదీ మన రాష్ట్రంలో పిల్లల పరిస్థితి. పక్క రాష్ట్రాల్లో ఆట పాటలకు ప్రాధాన్యం ఇస్తుండగా మనం పిల్లల్ని చదువుల యంత్రంలా చూస్తూ వారి మానసిక, శారీరక ఎదుగుదలను అడ్డుకుంటున్నాం.

- చదువొక్కటే అక్కరకు రాదు
- ఆ రెండూ ఉంటేనే పిల్లల్లో నైపుణ్యం
- క్రీడలతో పోటీతత్వం, మానసిక వికాసం
- సంగీతంతో ఉన్నత ఆలోచనా దృక్పథం
- కేరళ, తమిళనాడుల్లో వీటికే అధిక ప్రాధాన్యం

గుంటూరు(నల్లచెరువు): నూటికి నూరు శాతం అక్షరాస్యత ఉన్న కేరళ రాష్ట్రంలో అక్కడి చిన్నారులకు వారి తల్లిదండ్రులు చదువుతో పాటు ఆటల్లోనూ ప్రోత్సహిస్తారు. తమిళనాడులోనూ అక్కడి తల్లిదండ్రులు వారి పిల్లలకు ఏదో ఒక వాయిద్య పరికరంలో శిక్షణ ఇప్పిస్తుంటారు. అందుకే కేరళలలో వందల కొద్దీ స్పోర్ట్స్ క్లబ్‌లు, తమిళనాడులో లలిత కళా కేంద్రాలు ఉన్నాయి. అంటే ఆయా రాష్ట్రాల్లో క్రీడలకు, సంగీతానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. మరి మన రాష్ట్రంలో... చదువొక్కటే. తమ పిల్లాడికి మార్కులు ఎలా వస్తున్నాయో చూస్తున్నారు. అంతే తప్ప వారి లోకజ్ఞానాన్ని, ఎదుగుదలను, మేధో శక్తిని మాత్రం అంచనా వేయడం లేదు. బాల్యం నుంచి కేవలం చదువులకే పిల్లలను పరిమితం చేయడం వల్ల, ఉదయం నుండి రాత్రి వరకు పాఠశాలకు, పుస్తకాలకే పరిమితం చేయడం వల్ల ఇలా జరుగుతుందని అంటున్నారు.

ఒత్తిడి చదువులపై నిపుణులు, మానసిక వైద్యులు, మేధావులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే భావితరం నైపుణ్యాభివృద్ధి లేక కుంటుపడిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల్లో లోకజ్ఞానాన్ని, ఎదుగుదలను, మేధోశక్తిని చేతులారా అడ్డుకుంటున్నామని వాపోతున్నారు.

క్రీడలతో పోటీతత్వం, పట్టుదల

క్రీడలు శారీరక దృఢత్వాన్ని కలగ జేయడంతో పాటు మనిషిలో తర్ఫీనంగా ఉన్న పోటీ తత్వాన్ని నిద్రలేపడంతో మానసిక వికాసానికి, మేధోశక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తాయని మానసిక, క్రీడా నిపుణులు ఘంటా పథంగా చెబుతున్నారు. నేటి బాలురు భావి భారత పౌరుల్లో నూటికి 90శాతం మంది క్రీడలకు దూరంగా ఉంటున్నారు. ప్రైవేటు పాఠశాలలే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనూ క్రీడలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకుంటుంది.

● కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం అనే ఒక పట్టణంలో దాదాపు 250కు పైగా స్పోర్ట్స్ క్లబ్‌లు ఉంటే మన రాష్ట్రంలో మన గుంటూరులో చేతి వేళ్ల మీద లెక్కించే అన్ని క్లబ్‌లు కూడా లేవు. దీన్ని బట్టి మన దగ్గర క్రీడలకు ఎంత ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చు.

సంగీతంతో, వాయిద్య పరికరాలతో ఏకాగ్రత, నైపుణ్యం

కంప్యూటర్ కీ బోర్డు మీద అక్షరాలు ఉంటేనే వాటిని టైప్ చేసేందుకు కొందరు నానా తంటాలు పడుతుంటారు. అలాంటిది ఒక వేణువును తీసుకుని దాంతో సరిగమలు పలికించాలంటే.. ఒక డ్రమ్ తీసుకుని పాటకు అనుగుణంగా దాన్ని మోగించాలంటే... నాలుగు తీగలు ఉన్న గిటార్ తీసుకుని మనసును ఆహ్లాద పరచాలంటే.. దానికి ఎంత నైపుణ్యం కావాలి, ఎంత ఏకాగ్రత కావాలి, ఎంత సాధన కావాలి.. మరి ఇలాంటి పరికరాలను అలవోకగా వినియోగించేలా చిన్నారులకు తర్ఫీదునిస్తే. ఇక చెప్పేదేముంటుంది. వారు చదువులో ఏంటి అన్నింటిలో రాణించగలుగుతారు. అందుకే తమిళనాడులో తల్లిదండ్రులు వారి పిల్లలు ఏదో ఒక వాయిద్య పరికరంలో నైపుణ్యం సాధించేలా తర్ఫీదు ఇప్పిస్తున్నారు. ఇలా చేయడం వల్ల వారి పిల్లలు ఏదో అద్భుతాలు సాధిస్తారని కాదు. మనిషిగా ఉన్నతంగా ఎదుగుతారని, వారి ఆలోచనలు ఉన్నతంగా ఉంటాయని, వారు నైపుణ్యంగా వారి జీవితాన్ని నెట్టుకు వస్తారని, భవిష్యత్‌లో ఆటు పోట్లను సమర్థవంతంగా ఎదుర్కొంటారని చెబుతారు. మరి మన దగ్గర. ఇలాంటి వాటికి పిల్లలను బహుదూరంగా ఉంచుతారు. వేలల్లో ఒక్కరు మాత్రమే ఇలాంటి వాటిల్లో వారి పిల్లలకు తర్ఫీదు ఇప్పిస్తున్నారు.

● తమిళనాడు రాష్ట్రంలోని సేలం అనే చిన్న నగరంలో దాదాపు 50కు పైగా లలిత కళల్లో, క్రాఫ్ట్లలో శిక్షణ ఇప్పించే సంస్థలు ఉన్నాయి. మరి మన గుంటూరులో పట్టుమని పది కూడా ఇలాంటి సంస్థలు లేవు. లలిత కళల వైపు చిన్నారులను తల్లిదండ్రులు పంపక పోవడమే ఇందుకు నిదర్శనం.

డిగ్రీ విద్యార్థికి తహసీల్దార్ కార్యాలయం తెలియదు. గ్రాడ్యుయేట్ విద్యార్థిని ఒంటరిగా ఇంటర్వ్యూకు హాజరు కాలేదు. డిగ్రీ విద్యార్థికి ఒంటరిగా ప్రయాణించాలంటే జంకు. ఇంటర్ విద్యార్థి ఇంటి పక్కనే ఉన్న కిరాణా దుకాణానికి వెళ్లి పచారీ సరుకులు తీసుకు రాలేదు. మానసిక పరిపక్వత లేని వాళ్లకే ఇవి వర్తిస్తాయని మానసిక నిపుణులు తెలుపుతున్నారు.



చదువొక్కటే ఎందుకూ పనికి రాదు?

విద్యార్హత పత్రాలు, వాటిల్లో మార్కుల శాతం చూసి ఉద్యోగాలు ఇచ్చే రోజులకు నేడు కాలం చెల్లుతోంది. ఇటీవల ప్రముఖ కంపెనీలు చేపడుతున్న ఇంటర్వ్యూలే ఇందుకు నిదర్శనం. వ్యక్తి నైపుణ్యం, అతడిలో జిజ్ఞాస, నేర్చుకోవాలనే పట్టుదల, సాయం చేసే గుణం, ఔధార్యం వంటి వాటిని చూసి ఉద్యోగాలు ఇస్తున్నాయి. చదువును అసలు పట్టించుకోవడం లేదు. మొన్నటికి మొన్న ఓ ప్రముఖ కంపెనీ ఇంటర్వ్యూ చేస్తూ అభ్యర్థులను ఇటీవల చూసిని సినిమా పేరు అడిగి ఆ కథను ఇంగ్లీష్‌లో చెప్పమన్నారట. అలా చెప్పిన వారికి ఐదంకెల జీతం ఇచ్చి ఉద్యోగం ఇచ్చారట. ఇక్కడ విషయమేమిటంటే వారికి కావాల్సింది అనర్గళంగా ఇంగ్లీష్‌లో మాట్లాడటం, ఆ భాషపై పట్టు ఉండటం. అవి ఉంటే మిగతాది అంతా మేం చూసుకుంటాం అంటూ ఉద్యోగం ఇచ్చేశారట. మరో సంస్థ అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలిచి వారిని సాయంత్రం వరకు అలానే కదలకుండా కూర్చోబెట్టిందంట. చివరిదాకా ఓపిగ్గా ఉన్న వారిని ఎంపిక చేసి వారికి వేల జీతంతో నియామక పత్రాలు అందించిందంట. ఈ రెండు సంఘటనలు తరచి చూస్తే నైపుణ్యం, ఓపిక రెండూ కనిపిస్తాయి. ఈ రెండు క్రీడలు, ఆటలతోనే సాధ్యమన్నది నిపుణుల మాట. అందుకే తల్లిదండ్రులు సైతం ఇప్పటి నుంచి వారి పిల్లలు ఇలాంటి వాటిపై దృష్టి సారిస్తే మేలు.

కల్తీమయం



- మొన్న కారం.. నిన్న విత్తనాలు, ఎరువులు, నేడు పచ్చళ్లు
- ఆరోగ్యానికి హానికలిగించే రసాయనిక పదార్థాలతో తయారీ
- లేబరేటరీలో నిర్ధారించిన అధికారులు
- రాత్రికి రాత్రే నిల్వలను తరలించిన వ్యాపారులు
- మంగళగిరి పచ్చళ్లలో కల్తీలు ఉన్నట్లు గుర్తింపు

(ఆంధ్రజ్యోతి, గుంటూరు)

దేశవ్యాప్తంగా కల్తీలు, నకిలీలకు గుంటూరు కేంద్రంగా మారుతోంది. మొన్న యార్డు కేంద్రంగా కారం.. నిన్న ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, బయోలు.. నేడు పచ్చళ్లలో విషపూరితమైన రసాయనిక పదార్థాలను కలిపి అమ్ముతున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. కల్తీలు, నకిలీలకు సంబంధించిన వ్యాపారులను అదుపుచేయడానికి కఠినమైన చట్టాలు, శిక్షలు లేకపోవడంతో ఇవి యథేచ్ఛగా మార్కెట్‌లోకి వస్తున్నాయి. తాజాగా మంగళగిరి కేంద్రంగా పచ్చళ్లలో కల్తీలు ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. లేబరేటరీ నుంచి రిపోర్ట్ వచ్చిన వెంటనే మంగళగిరి వ్యాపారి నిల్వ ఉన్న పెద్దమొత్తంలో సరుకును తెరచాటుగా మార్కెట్‌లోకి పంపేశారు. లేబరేటరీ నివేదికలు బహిర్గతం కాకముందే సంబంధిత అధికారులు వ్యాపారి వద్ద పెద్దఎత్తున ముడుపులు అందుకొని సరుకును దొడ్డిదారిన పంపడానికి సహకరించారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

పచ్చళ్లలో ఎరిత్రోసిన్, ఫెర్రస్ ఆక్సైడ్‌లు

నాణ్యత లేని మిర్చి (తెల్లకాయలు) కారంతో పచ్చళ్లు తయారుచేసి, రంగు రావడం కోసం ఎరిత్రోసిన్, రోడామిన్‌బి, ఫెర్రస్ ఆక్సైడ్ అనే రసాయనిక పదార్థాలను కలుపుతున్నట్లు తెలుస్తోంది. మంగళగిరిలో రెండు నెలల క్రితం కల్తీ పచ్చళ్ల తయారీ పెద్దఎత్తున జరుగుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో నిఘావర్గాలు దాడులు చేశాయి. నిమ్మ, మామిడి పచ్చళ్లను స్వాధీనం చేసుకున్నారు. టన్నుల కొద్దీ పచ్చళ్ల ముడి పదార్థం నిల్వలను గుర్తించారు. శాంపిళ్లను సేకరించి పరీక్ష నిమిత్తం లేబరేటరీకి పంపగా.. పచ్చళ్లలో రసాయనిక పదార్థాలు కలిపినట్లు తేలింది. నిమ్మలో ఎరిత్రోసిన్, మామిడిలో రోడామిన్-బి, ఫెర్రస్ ఆక్సైడ్ కలిపినట్లు అధికారులు నిర్ధారించారు. దీనికి సంబంధించిన నివేదికను అధికారులకు పంపారు. అయితే పరీక్ష ఫలితాలు లిఖితపూర్వకంగా రాకముందే అధికారులు వ్యాపారికి మౌఖికంగా తెలిపారు. లిఖిత పూర్వకంగా నివేదిక వచ్చే లోపు రూ. కోట్లలో నిల్వ ఉన్న పచ్చళ్ల ముడిసరుకును వెంటనే మార్కెట్‌లోకి తరలించేశారు. సంబంధిత అధికారులకు పెద్దఎత్తున ముడుపులు అందినట్లు నిఘావర్గాల దృష్టికి వచ్చింది.

కల్తీలను అరికట్టేదెప్పుడు?

జిల్లాలో కల్తీల సరుకును అరికట్టేదెప్పుడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 7-8 నెలల క్రితం గుంటూరు యార్డు కేంద్రంగా కల్తీ కారం రాకెట్ వెలుగులోకి వచ్చింది. అప్పట్లో కేసులతో హడావుడి చేసిన అధికారులు తరువాత దీన్ని సైలెంట్‌గా సెటిల్ చేసుకున్నట్లు పుకార్లు వచ్చాయి. సుమారు వంద కారం శాంపిళ్లను పరీక్షించగా సుమారు 60 వరకు కల్తీలని తేలాయి. ఈ వ్యవహారంలో రూ.కోట్లలో చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. గుంటూరు కేంద్రంగా 3-4 నెలల క్రితం నకిలీ విత్తనాలు, కల్తీఎరువులు, పురుగు మందులు, బయోలు వెలుగులోకి వచ్చాయి. కేసులు నమోదు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు తర్వాత చేతులు దులుపుకొనడం వెనుక కల్తీ, నకిలీ వ్యాపారుల నుంచి భారీగా ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు వినవచ్చాయి. కొంతమంది ప్రజాప్రతినిధులు, వారి బంధువులు కూడా కల్తీ, నకిలీ విత్తన, ఎరువుల వ్యాపారులకు అండగా ఉన్నట్లు సమాచారం. తాజాగా కల్తీ పచ్చళ్లు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే వీటిని నియంత్రించాల్సిన అధికారులు వ్యాపారుల నుంచి రూ. లక్షల్లో ముడుపులు అందుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మండల, మున్సిపల్ కేంద్రాల్లో కొన్నిచోట్ల డ్వాక్రా సంఘాల పేరుతో కూడా కల్తీ పచ్చళ్ల వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది.

ఆరోగ్యానికి హానికరం..

పచ్చళ్లలో కలిసే రసాయనిక పదార్థాలు ప్రజల ఆరోగ్యానికి హానిచేస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నిమ్మకాయ పచ్చడిలో కలిపే ఎరిత్రోసిన్ వల్ల పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. మామిడికాయలో రోడామిన్- బి, ఫెర్రస్ ఆక్సైజ్ కలపడం వల్ల కేన్సర్, మూత్ర పిండాల వ్యాధులు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. పచ్చళ్ల ముడి పదార్థం నిల్వ ఉండటం వల్ల బూజు పట్టి బ్యాక్టీరియా చేరుతుంది. బ్యాక్టీరియా వచ్చిన పచ్చళ్లు తింటే జీర్ణకోశ వ్యాధులు వస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. కల్తీ పచ్చళ్లు, వివిధ రకాల రసాయనాలు కలిసిన పచ్చళ్లు తింటే మహిళలు, పురుషుల్లో థైరాయిడ్ సమస్య వచ్చే అవకాశం ఉంది.

ఏటా రూ. 500 కోట్ల వ్యాపారం

జిల్లాలో ఏటా రూ. 500 కోట్ల వరకు పచ్చళ్ల వ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా పసుపు, మిర్చి వ్యాపారాలకు గుంటూరు కేంద్రంగా ఉంది. దుగ్గిరాల పసుపు యార్డు, గుంటూరు మిర్చి యార్డుల నుంచి సరుకును కొనుగోలు చేస్తున్నారు. పసుపు, మిర్చిని కొనుగోలు చేసి పచ్చళ్లను తయారు చేస్తుంటారు. ప్రధానంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్వాక్రా సంఘాలు కూడా పచ్చళ్లు తయారు చేస్తున్నారు. మార్కెట్‌లో డ్వాక్రా సంఘాల వ్యాపారం 25-35 శాతం ఉంది. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల లావాదేవీలు 65 - 75 శాతం ఉన్నాయి. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కల్తీ పచ్చళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు, ప్రభుత్వం ఇస్తున్న హామీలు అమలు కావడం లేదు.

పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువ...

కల్తీ వ్యాపారులకు పెట్టుబడి తక్కువ... ఆదాయం ఎక్కువగా ఉంది. ప్రధానంగా ఖాళీ డ్రమ్ములు, కల్తీ కారం, తయారు చేసిన సరుకును నిల్వ చేయడానికి గిడ్డంగులు ఉంటే చాలు. మార్కెట్‌లో కాయల ధరలు తక్కువగా ఉన్నప్పుడు కొనుగోలు చేస్తారు. ముందుగా కాయలు కోసి ఉప్పు, కారంతో ఆ మిశ్రమాన్ని 200 లీటర్లు, కిలోల డ్రమ్ముల్లో నిల్వ చేస్తారు. ఆ డ్రమ్ములపైన గుడ్డలు కట్టి గిడ్డంగుల్లో ఉంచుతారు. చిల్లర వ్యాపారులు వీరి నుంచి డ్రమ్ము ల్లో ఉన్న ముడిపదార్థాన్ని కొనుగోలు చేస్తారు. మళ్లీ వీటిని నూనెలో తాలింపు వేసి కారం, రంగులు, రసాయనాలు కలుపుతారు. మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి కిలో రూ. 150 నుంచి రూ. 300 వరకు అమ్ముతుంటారు. ఎటువంటి లైసెన్సులు, ప్రభుత్వ అనుమతి లేకుండానే వ్యాపారులు పచ్చళ్లను తయారు చేసి మార్కెట్‌లో విక్రయాలు జరుపు తుండడం గమనార్హం!

నాణ్యతాప్రమాణాలు పాటించాలి

● పచ్చళ్ల తయారీదారులు, నిర్వాహకుల సమావేశంలో జేసీ శుక్లా వెల్లడి

గుంటూరు (పాతగుంటూరు): ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని పచ్చళ్లు తయారీ చేసే యాజమాన్యాలు, సంస్థలు నాణ్యతాప్రమాణాలు పాటించాలని జాయింట్ కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో పచ్చళ్ల తయారీదారులు, యాజమానులు, నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పచ్చళ్ల తయారీకి కొనుగోలు చేసే ముడిపదార్థాలు ముం దుగా కొన్నవి ముందుగా వాడాలని, తప్పు పట్టిన ఇనుప వస్తువులతో కాయలను గాని, పండ్లను గాని కోయడానికి వాడరాదన్నారు. కారం, వంట నూనెలు బ్రాండెడ్ సంస్థలకు చెందినవే వాడాలన్నారు. నిల్వ ఉంచేందుకు లిక్విడ్ గ్లూకోజ్ డ్రమ్ములనే వాడాలని సూచించారు. తయారీదారులు తాము తయారు చేసిన పచ్చళ్లను పరీక్షల నిమిత్తం స్వచ్ఛందంగా ల్యాబ్‌లకు పంపి సర్టిఫైడ్ చేయించాలని ఆమె ఆదేశించారు. పచ్చళ్ల తయారీదారులు సంబంధిత శాఖ నుంచి అనుమతులు పొంది, లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. చిరువ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం వ్యాపారంచేయాలనే నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని భావించిందన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మార్కెట్లో పచ్చళ్లను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సులు లేని వారు వెంటనే లైసెన్సులు తీసుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంవత్సరానికి రూ. 12 లక్షల లోపు టర్నోవర్ ఉంటే రిజిస్ట్రేషన్ సరిపోతుందనారు. రూ.12 లక్షల కంటే ఎక్కువ టర్నోవర్ ఉంటే లైసెన్సు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ప్యాకింగ్ చేసే సమయంలో పచ్చడి తయారు చేసిన సమయం, అది కాలం చెల్లే సమయం, ఎక్కడ తయారు చేశారనే విషయాలను తప్పని సరిగా ముద్రించాలన్నారు. లైసెన్సు లేదా, రిజిస్ట్రేషన్ నంబర్లకు కూడా అందులో పొందుపర్చాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. కల్తీ పచ్చళ్లకు, ఇతర పదార్థాలకు గుంటూరు కేంద్రమైన ఆరోపణలను, అపోహలను ప్రజలకు దూరం చేసేందుకు వ్యాపారవేత్తలు సహకరించాలని జేసీ కోరారు. సమావేశంలో పౌరసరఫరాలశాఖ అధికారి చిట్టిబాబు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గౌస్‌మొహిద్దీన్, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పచ్చళ్ల తయారీదారులతో మాట్లాడుతున్న జేసీ కృతిక శుక్లా



ఈఫిల్ టవర్



తాజ్‌మహల్



రోమన్ కొలోసియం



ఈజిప్టు పిరమిడ్



లీనింగ్ టవర్ ఆఫ్ పీసా



ఒకే చోట కొలువైన వింతలు....



క్రైస్ట్ ది రిడీమర్

గుంటూరులో ప్రపంచ వింతలు

ప్రపంచంలోని వింతలు.. గుంటూరులో కొలువుతీరాయి. గుంటూరులోని ఎల్ఈఎం పాఠశాల ఆవరణలో తాజ్‌మహల్, గ్రేట్ వాల్ ఆఫ్ చైనా, రోమన్ కొలోసియం, లీనింగ్ టవర్ ఆఫ్ పీసా, ఈఫిల్ టవర్, ఈజిప్టు పిరమిడ్, క్రైస్ట్, ది రిడీమర్‌ల నమూనాలు ఆకట్టుకుంటున్నాయి. విద్యుత్ వెలుగుల్లో మరింత ఆకర్షణీయంగా ఉన్నాయి. ఒకే చోట ఏడు వింతలను చూసే భాగ్యాన్ని ఎగ్జిబిషన్ నిర్వాహకులు కల్పించారు.

--ఫొటోలు : వీవీఆర్ ఉమామహేశ్వరరావు

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?


నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను

జాలులో ఉన్నా కానీ జూన్‌లో లేను

గుడిలో ఉన్నా కానీ బడిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :

1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

చెప్పగలరా? : నాలుగు

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ
12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి
2) డి	7) సి	12) ఎ
3) బి	8) బి	13) సి
4) ఎ	9) ఎ	14) సి
5) బి	10) డి	15) ఎ

16) సి	23) ఎ	30) బి
17) బి	24) డి	31) ఎ
18) బి	25) సి	32) డి
19) సి	26) సి	33) డి
20) ఎ	27) సి	34) డి
21) డి	28) ఎ	35) సి
22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్రీమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగిల్స్ విజేత?
ఎ) పీటర్ గేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లొపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) ఆలిసియ వికెండర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్దిపేట)
సి) నవీపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మంధన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హాంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్ట్‌లో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తల్వార్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్తాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్తాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సోహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లేట్ క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్తాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్తాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎస్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృత వర్షిన్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఓరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) ఛత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నియా

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపీచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝారియా ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్యిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

			19) ఎ	27) ఎ	35) సి
			20) సి	28) బి	36) బి
1) సి	7) డి	13) సి	21) డి	29) బి	37) డి
2) ఎ	8) డి	14) ఎ	22) ఎ	30) ఎ	38) సి
3) డి	9) బి	15) బి	23) సి	31) బి	39) బి
4) ఎ	10) ఎ	16) బి	24) బి	32) సి	40) ఎ
5) సి	11) ఎ	17) ఎ	25) డి	33) డి	41) డి
6) బి	12) ఎ	18) బి	26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం/ బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

ఆంధ్రుల సత్తాచాటిన ధీశాలి ప్రకాశం



ప్రసంగిస్తున్న డాక్టర్ శ్రీధర్, వేదికపై రామమనోహరరావు

● సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్

● ప్రధాన కార్యాలయంలో 'ఆంధ్రకేసరి'కి నివాళులు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

దేశం కోసం, ప్రజల కోసం సర్వం త్యాగంచేసిన మహనీయుడు 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు అని సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ కొనియాడారు. ఉమ్మడి మద్రాసుకు, అనంతరం ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని విజయవాడలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో బుధవారం టంగుటూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం అధికారులు, ఉద్యోగులనుద్దేశించి శ్రీధర్ ప్రసంగిస్తూ ఆంధ్రుల ఉనికిని ప్రపంచానికి తొలిసారి చాటిన ధీశాలి ప్రకాశం పంతులు అని అన్నారు. పూర్వపు గుంటూరు జిల్లా, ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని వినోదరాయునిపాలెంలో ఒక పేద కుటుంబంలో జన్మించిన టంగుటూరి అనేక కష్టనష్టాలకోర్చి విద్యాభ్యాసం చేసి, లండన్‌లో బారిస్టర్ కోర్సు అభ్యసించారని, అనంతరం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించి, ప్రముఖ న్యాయవాదిగా ఎదిగారని పేర్కొన్నారు. బిపిన్‌చంద్రపాల్ స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరంలోకి దూకిన ఆయన ప్లీడర్‌గా సంపాదించిన లక్షలాది రూపాయలను దేశం కోసం అర్పించారని కొనియాడారు. సైమన్ కమిషన్ గోబ్యాక్ అంటూ జరిగిన ఉద్యమ సందర్భంగా తెల్లవారి తుపాకులకు ఎదురొడ్డి, తన ఛాతీని చూపడం ద్వారా 'ఆంధ్రకేసరి'గా పేరొందిన ఆయన నిజమైన నాయకత్వ లక్షణాలు కలిగిన, ప్రజలను తనవెంట నడిపించగలిగిన మహానేతగా రాణించారన్నారు. ఉన్నత విలువలతో కూడిన ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం నాయకత్వం, ప్రజల కోసం రాజకీయం అనే సిద్ధాంతాన్ని తూ.చ. తప్పకుండా ఆచరించి చూపిన ప్రకాశం పంతులు ఆశయాలను సదా స్మరించుకుంటూ అందరం ముందుకు సాగాలని శ్రీధర్ ఆకాంక్షించారు.

ఆంధ్రకేసరి జయంత్యుత్సవాలను ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 72 సంవత్సరాల తర్వాత నేడు రాష్ట్ర పండుగగా జరుపుకోవడం ఆనందదాయకమని సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహరరావు అన్నారు. ప్రకాశం పంతులు పేరిట ప్రకాశం జిల్లాను ఏర్పాటుచేయడం ఆ మహామనిషికి మనమిచ్చిన సముచిత నివాళిగా అభివర్ణిం చారు. అప్పట్లోనే ప్లీడర్‌గా సంపాదించిన సుమారు రూ.13 లక్షలను దేశం కోసం సమర్పించడం ఆయన నిస్వార్థ బుద్ధికి, దేశభక్తికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ ఉద్యోగులు గాయత్రి, సంతోషి, జల్లి రాంబాబు ఆంధ్రకేసరి సేవలను ప్రస్తుతిస్తూ చేసిన ఉత్తేజపూరిత ప్రసంగం ఆకట్టుకుంది.



బీవీ పట్టాభిరామ్‌ను సత్కరిస్తున్న వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్

లక్ష్యసాధన దిశగా ముందుకుసాగాలి

● కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టుసాధించాలి

● వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్

ఏఎన్‌యూ: విద్యార్థులు ఉన్నత జీవితానికి లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ అన్నారు. యూనివర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో బుధవారం వ్యక్తిత్వ వికాస అభివృద్ధి అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వైస్‌చాన్సలర్ ఆచార్య రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్త పట్టాభిరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, స్నేహితులను పరిగణలోకి తీసుకోవద్దని, తమలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు స్వయంగా లక్ష్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఆంగ్లంలో పట్టు సాధించాలన్నారు. యూపీలో బీటెక్ పూర్తిచేసినవారు స్వీపర్లు, బస్సు కండక్టర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడం బాధాకరమన్నారు. డిగ్రీలతో సాధించేదేమీలేదని, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టుసాధిస్తే ఏరంగంలోనైనా రాణించవచ్చన్నారు. చదువు పూర్తయ్యేవరకు రాజకీయాలు, సినిమాలు, ప్రేమకు దూరంగా ఉండాలని కోరారు. ప్రవర్తన, వ్యవహార శైలిలో పెద్దతరహాగా ఆలోచించాలన్నారు. తమలో ఉన్న బలహీనతలను గుర్తించి వాటినుంచి బలం పుంజుకోవాలన్నారు. సమయపాలన, నిజాయితీతో ముందుకు సాగాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహికులకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. ఉద్యోగాలు పొందేవారిగా కాకుండా ఉద్యోగావకాశాలు కల్పించేవిధంగా కృషిచేయాలన్నారు. ఏఎన్‌యూ నుంచి తాను పీహెచ్‌డీ పొందడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాజమండ్రి ఆదికవి నన్నయ్య వర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య ఎం.ముత్యాలనాయుడు, ప్రిన్సిపాల్ ఆచార్య నూర్‌బాషా అబ్దుల్, పరిశోధన విభాగం కో ఆర్డినేటర్ ఆచార్య రత్నషీలామణి, ఆంగ్ల విభాగ కోఆర్డినేటర్ డాక్టర్ జి.చెన్నారెడ్డి, పూర్వ ఓఎస్‌డీ ఆచార్య ఎన్.శ్యామ్యూల్ పాల్గొన్నారు.

అక్టోబర్ 2న ఆర్‌ఎంపీల రాష్ట్ర సదస్సు

● గుంటూరు లేదా విజయవాడలో నిర్వహణ

● ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరు

గుంటూరు (మెడికల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య 22వ వార్షికసదస్సు అక్టోబర్ 2న గుంటూరు లేదా విజయవాడలో భారీ స్థాయిలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాఖ్య గౌరవాధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు టి.రాజా సిద్దార్థ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 65వేల మంది ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు కమ్యూనిటీ పారామెడిక్‌గా శిక్షణ ఇచ్చి అధికారిక గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. తమకు గుర్తింపు ఇవ్వాలని కోరుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు 50 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేస్తుంటే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌లు చొరవ తీసుకొని ఈ నెల 22న జీవో నెంబరు 465 విడుదల చేశారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ రెండున జరిగే తమ సంఘం రాష్ట్ర స్థాయి వార్షిక సదస్సుకు సీఎం చంద్రబాబును ఆహ్వానించి ఆయనను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞత చాటుకుంటామని తెలిపారు. ఆర్‌ఎంపీ, పీఎంపీ లకు గుర్తింపు లభించే జీవో విడుదల కావడంలో శాసన మండలి సభ్యుడు టీడీ జనార్ధన్ కృషిచేశారని, ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తింపు

రాష్ట్ర ప్రభుత్వం వైద్యసేవలు అందించలేని మారుమూల గ్రామాల్లో సైతం ఆర్‌ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యులు సేవలు అందిస్తున్నారని డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాజా సిద్ధార్థ పేర్కొన్నారు. వారి ప్రథమ చికిత్సల ద్వారా ప్రజల విలువైన సమయం, డబ్బు వృధా కాకుండా కాపాడుతున్నారని వివరించారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలతో ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ఆరునెలల పాటు మెడికల్ కళాశాలల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, మూడు నెలల పాటు శిక్షణ ప్రభుత్వాస్పత్రుల్లో ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందన్నారు. అనంతరం వారికి రాత పరీక్షలు నిర్వహించి పారా మెడికల్ బోర్డు ద్వారా కమ్యూనిటీ పారామెడిక్స్ (సీపీ)గా ధ్రువపత్రాలు జారీ చేస్తారని వారు తెలిపారు.

వర్సిటీని సందర్శించిన చైనా బృందం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని బుధవారం చైనా బృందం సందర్శించింది. వర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య ఎ.రాజేంద్ర ప్రసాద్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అందులో ప్రధానంగా విజయవాడలో నిర్మించనున్న చైనా కంపెనీల నేతృత్వంలో రూపుదిద్దుకుంటున్న విజయవాడ కోయర్ నిర్మాణంలో యూనివర్సిటీ ఆర్కిటెక్ట్ విద్యార్థులు సహకారం అందించాలని చైనా బృందం కోరినట్లు వైస్‌చాన్సలర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి విభాగ డైరెక్టర్ ఆచార్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


వైస్‌చాన్సలర్ ఆచార్య రాజేంద్రప్రసాద్‌తో సమావేశమైన చైనా బృందం

విపత్తులపై సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యం

● ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్ సింగ్

తాడేపల్లి: రాష్ట్రంలో విపత్తులను ఎదుర్కోవడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యమని, సదరు పరిజ్ఞానాన్ని నిత్యం ఉపయోగించుకోవాలని ల్యాండ్, ఎండోమెంట్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్ అన్నారు. బుధవారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కార్యాలయానికి మన్మోహన్‌సింగ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ శాఖలోని వివిధ అంశాలు, జాతీయ తుపాను విపత్తు తగ్గింపు పథకం అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు.. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమిషనరు ఎంవీ శేషగిరిబాబు మాట్లాడుతూ విపత్తులు ఎదుర్కోవడానికి రాష్ట్ర విపత్తుల శాఖ సన్నద్ధంగా వుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడంలో విపత్తుల శాఖ ముందుందన్నారు. విపత్తు నిర్వహణలో ప్రతి పథకాన్ని సద్వినియోగం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విపత్తుల శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు, పరిపాలనాధికారి వి.నాన్‌రాజు, ఎన్‌సీఆర్‌ఎంపీ అధికారులు పాల్గొన్నారు.


సమీక్ష జరుపుతున్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్ సింగ్

25 ఏళ్లైనా.. నో టెండర్

● రూ.50 కోట్ల ఆదాయం పక్కదారి
● పాతవారికే కార్పొరేషన్ దుకాణాలు
● 300 జీఎంసీ షాపుల లీజుల్లో చేతివాటం
● నిబంధనలకు విరుద్ధమైనా అధికారుల ఆమోదం
● కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌కు పలువురి ఫిర్యాదు

గుంటూరు(కార్పొరేషన్): రాజధాని జిల్లా కేంద్రమైన గుంటూరులో దుకాణాల కోసం వ్యాపారులు పోటీ పడుతున్నారు. దీంతో దుకాణాలకు తీవ్రమైన డిమాండ్ వచ్చింది. ఇదే అదునుగా ఆయా యజమానులు అద్దెలను, అడ్వాన్సులను మూడు నుంచి నాలుగు రెట్లు పెంచారు. కాని కార్పొరేషన్ ఆ ఆదాయం తమకు వద్దనుకుంటుంది. రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఉన్నా వాటికి



జాలయ్య మార్కెట్

టెండర్లు పిలవకుండా 25 సంవత్సరాలుగా పాతవారికే ఇస్తుంది. 25 ఏళ్లు నిండిన షాపులకు జీవో నెంబర్ 120 ప్రకారం కొత్తగా టెండర్లు పిలిచి అందులో పాల్గొన్న వారికి షాపుల లీజులు కేటాయించాలి. అయితే అందుకు విరుద్ధంగా నగరపాలక సంస్థకు చెందిన 300 షాపులకు ఎటువంటి టెండర్లు లేకుండానే పాత వారితోనే అధికారులు లీజు అగ్రిమెంట్‌లను కుదుర్చుకున్నారు. టెండర్లు లేకుండా కారు చౌకగా జీఎంసీ షాపులను రెవెన్యూ అధికారులు పాత వారికే కట్టబెట్టారు. దీంతో నగరపాలక సంస్థకు రావాల్సిన రూ.50 కోట్ల ఆదాయం పక్కదారి పట్టింది. అందుకు రెవెన్యూ అధికారులకు భారీగా నజరానాలు ముట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. షాపుల లీజులపై రెవెన్యూ అధికారులు, డిప్యూటీ కమిషనర్ నుంచి వచ్చిన ప్రతిపాదనలను అప్పటి కమిషనర్ నాగలక్ష్మి, ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండేలు ఆమోదించారు. ఎటువంటి జీవోలను, నిబంధనలను పాటించకుండా విధుల నుంచి వచ్చిన ప్రతిపాదనలను అధికారులు యథావిధిగా ఆమోదించడంపై అప్పట్లో విమర్శలు వచ్చాయి.

సబ్ లీజులకు ఇచ్చుకుని భారీ ఆదాయం

నగరపాలక సంస్థ పరిధిలో రాజారాం కాంప్లెక్స్, జాలయ్య మార్కెట్, లీలామహల్ షాపింగ్ కాంప్లెక్స్, బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్, నాజ్ సెంటర్ షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు ఉర్దూ స్కూల్ ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లలో మొత్తం 300లకు పైగా దుకాణాలు ఉన్నాయి. వీటికి 25 సంవత్సరాల కాల పరిమితి పూర్తి అయింది. అప్పట్లో దుకాణాలు దక్కించుకున్న పాట దారులు నామినల్ అద్దె చెల్లిస్తూ వీటిని సబ్ లీజులకు ఇచ్చుకొని భారీగా ఆదాయం పొందుతున్నారు. ప్రస్తుతం ఒక్కొక్క షాపునకు నెలకు రూ.2 వేల చొప్పున చెల్లిస్తున్నారు. టెండర్లు నిర్వహిస్తే ఒక్కొక్క షాపునకు రూ.20 వేల వరకు నెలకు చెల్లించే వారు ముందుకు వచ్చేవారు. బహిరంగ ప్రకటన ద్వారా ఆ 300 షాపులకు బహిరంగ వేలం నిర్వహిస్తే రూ.50 కోట్లకుపైగా ఆదాయం చేకూరేది. ఏడాదికి ఈ ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా అధికారులు గండి కొట్టారని పలువురు విమర్శిస్తున్నారు. కార్పొరేషన్‌కు సంబంధించిన షాపుల లీజులకు టెండర్లు నిర్వహించకుండా ఏకపక్షంగా పొడిగించడంపై నగరానికి చెందిన కొందరు కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారని తెలిసింది అధికారులు వ్యవహరించిన తీరు, మొత్తం 300 షాపులకు టెండర్లు లేకుండా పాత వారినే కొనసాగించడంపై పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నట్లు ఆయా ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.

గృహనిర్మాణంలో పురోగతి తీసుకురావాలి

చీఫ్ సెక్రెటరీ దినేష్‌కుమార్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : జిల్లాలో అర్బన్, రూరల్ హౌసింగ్‌లో పురోగతి తీసుకురావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌ని ఆదేశించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. రియల్‌టైం గవర్నెన్స్, తాగునీరు, స్వచ్ఛ భారత్ మిషన్, ఎన్‌టీఆర్ హౌసింగ్ స్కీం, హరితహారం, ఇసుక విధానం, ఆరోగ్య సేవలు తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువు లోపు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి గృహనిర్మాణాలను పూర్తి చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో జేసీ కృతిక శుక్ల, ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదాం

ఏఎన్‌యూ: పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదామని తెలుగు యువత జిల్లా నాయకులు రావిపాటి సాయికృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం వర్సిటీ ప్రధాన ముఖద్వారం వద్ద మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులు, సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోడూరు కనకరాజు, రాంకూరి చంద్ర శేఖర్, నంబూరు సాంబయ్యలు మాట్లాడారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు పందిటి శ్యాంసన్, తెలుగు యువత నాయకులు నంబూరు జోషిప్రకాష్, పరిశోధకులు రామారావు, సురేంద్ర, శరణ్, జయకర్, సందీప్, శరత్ పాల్గొన్నారు.

వీవీఐటీలో వర్క్‌షాప్ ప్రారంభం

పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ)లో రెండు రోజుల వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైందని కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. సాఫ్ట్‌వేర్ క్రాఫ్ట్ మన్‌షిప్ అను అంశంపై జరుగుతున్న ఈ



వర్క్‌షాపులో ప్రసంగిస్తున్న ఉన్నం కిషోర్‌బాబు

జాతీయస్థాయి వర్క్ షాప్‌కు ముఖ్య అతిథి, రిసోర్స్‌పర్సన్‌గా నోకియా - ఇండియా, బెంగుళూరుకు చెందిన ప్రొడక్ట్ అనలిస్ట్ ఉన్నం కిషోర్‌బాబు విచ్చేశారన్నారు. సందర్భంగా ఉన్నం కిషోర్‌బాబు మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ డిజైన్‌ను పరిశ్రమ దృష్టితో చూడాలన్నారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలోకి వచ్చేటప్పుడు మంచి ప్రణాళికతో రావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎం.కృష్ణ, సీఎస్‌ఈ, ఐటీ, ఎంసీఏ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

● సదరన్ డిస్కం సీఈ రాజబాపయ్య

గుంటూరు: ఉద్యోగులు విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సదరన్ డిస్కం విజయవాడ జోన్ చీఫ్ ఇంజనీర్ కె. రాజబాపయ్య సూచించారు. సంగడిగుంట రోడ్డులోని విద్యుత్ భవన్‌తో బుధవారం అధికారులు, సిబ్బందికి శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఉద్యోగుల సర్వీసు నిబంధనలలో నిష్ణాతుడైన కేఎస్ శ్రీనివాస్ (ఏపీ ట్రాన్స్‌కో విశ్రాంత జాయింట్ సెక్రటరీ)తో శిక్షణా శిబిరం ఏర్పాటు చేయటం ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఎస్ఈ బి. జయభారతరావు మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాలతో ఉద్యోగులకు వచ్చే ఎన్నో సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శిక్షణా శిబిరంలో సందేహాల నివృత్తికి విచ్చేసిన శ్రీనివాస్‌ను సీఈ, ఎస్ఈ, డీఈలు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు డీఈలు విజయ్‌కుమార్, ఆర్మ్‌స్ట్రాంగ్, వి. భాస్కరబాబు, టి. శివనాగేశ్వరరావు, జిల్లాలోని ఏఏవోలు, జేఏవోలు, పర్సనల్ అధికారి మాధవీలత తదితరులున్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న చీఫ్ ఇంజనీర్ రాజబాపయ్య, ఎస్ఈ జయభారతరావు, శ్రీనివాస్

సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలి

● జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్

ఆంధ్రజ్యోతి - గుంటూరు : సహజ వనరులను ఉపయోగించుకోవడం వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, సోలార్ విద్యుత్‌ను అందరు తయారు చేసుకుంటే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్ అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. జిల్లా పరిషత్ కార్యాలయానికి 20 కిలో వాట్‌ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను 5-6 నెలల క్రితం ఏర్పాటు చేశారు. జాతీయ సహజ వనరుల సంస్థ దీనికి 40 శాతం సబ్సిడీ మంజూరు చేసింది. జడ్పీకి 40 శాతం కింద 2లక్షల 92వేల 350 సబ్సిడీ సొమ్మును బుధవారం నెడ్ క్యాప్ పీడీ హరనాథ్‌బాబు, సీఈవో సోమేపల్లి వెంకట సుబ్బయ్య, చైర్‌పర్సన్ జానీమూన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జానీమూన్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు. పీడీ హరనాథ్‌బాబు మాట్లాడుతూ జడ్పీలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ వలన రోజుకు 80 - 100 యూనిట్‌ల విద్యుత్ తయారవుతున్నట్లు చెప్పారు. సీఈవో సోమేపల్లి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సొంత భవనాలు ఉన్న మండల పరిషత్ కార్యాలయాల్లో దశల వారీగా సోలార్ పవర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రం సబ్సిడీగా మంజూరు చేసిన నిధుల చెక్కును పీడీ హరనాథ్‌బాబు చైర్‌పర్సన్ జానీమూన్‌కు అందజేశారు.



జానీమూన్‌కు చెక్కు అందజేస్తున్న నెడ్ క్యాప్ పీడీ హరనాథ్‌బాబు

27న ఆంధ్రావర్సిటీ పూర్వవిద్యార్థుల సమావేశం

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా ఈనెల 27న ఆంధ్రావర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కృష్ణా, ఆంధ్రా, ఏఎన్‌యూ వర్సిటీల వీసీలు ముఖ్య అతిథులుగా, రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారు. ఈ సంఘ తాత్కాలిక కన్వీనర్‌గా ఫిజిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం రామిరెడ్డి వ్యవహరిస్తున్నారు.

విద్యుత్ ఘాతానికి గురైన వర్సిటీ ఉద్యోగి

వర్సిటీ పరిధిలో వేతన ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న గోపి బుధవారం విద్యుత్ ఘాతానికి గురయ్యారు. మంగళవారం కురిసిన వర్షానికి తోడు గాలులు వీయడంతో కరెంటు తీగలు చెట్లపై పడగా వాటిని తొలగించే క్రమంలో స్వల్పంగా విద్యుత్ ఘాతానికి గురయ్యాడు.

వర్సిటీ వసతి గృహంలో ఉద్యోగిపై పరిశోధకుడి దాడి

వర్సిటీ బాలుర వసతి గృహంలో మంగళవారం రాత్రి వివాదం నెలకొంది. వేతన ఉద్యోగి అనీల్‌కుమార్‌పై పరిశోధకుడు మల్లికార్జున్ దురుసుగా వ్యవహరించిన ఘటన చోటు చేసుకుంది. డైనింగ్ హాలులో చోటు చేసుకున్న చిన్నపాటి వాదోపవాదాలు ఘర్షణకు దారితీశాయి. పరిశోధకుడు మల్లికార్జున్ సదరు ఉద్యోగి అనీల్‌కుమార్‌పై సాంబారు బకెట్ విసరడంతో ఉద్యోగికి కొంత మేర ప్రమాదం జరిగింది. ఈ అంశంపై హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, దినసరి వేతన ఉద్యోగుల సంఘం నాయకులు, వర్సిటీ వీసీని కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు.

నేడు ఏఐసీటీఈ స్వచ్ఛత కమిటీ రాక

వర్సిటీలో ఈ స్వచ్ఛత, పరిశుభ్రతను పరిశీలించి ర్యాంకు కేటాయింపు కోసం గురువారం ఏఐసీటీఈ బృందం వర్సిటీని సందర్శించనున్నట్లు వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ అన్నారు. సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మశి, ఆర్కిటెక్చర్ కళాశాలల పరిధిలోని పరిసరాలను, పరిశుభ్రతను పరిశీలించనున్నారు. 26న యూజీసీ బృందం వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలతో పాటు వర్సిటీ మొత్తాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు. పరిశుభ్రత, శానిటరీ తదితర అంశాలను పరిశీలిస్తారన్నారు.

సెలవుల్లోనూ విద్యుత్ బిల్లుల చెల్లింపు

గుంటూరు: వినాయకచవితి (శుక్రవారం), ఆదివారం రోజున కూడా విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ రెవెన్యూ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఈ బి. జయభారతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో బిల్లుల చెల్లింపునకు వీలుగా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

● ముగ్గురు ఏటుకూరు వాసులకు గాయాలు

గుంటూరు: స్థానిక నల్లచెరువు రోడ్డులోని పత్తిమిల్లు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. ఈస్ట్ ట్రాఫిక్ సీఐ వంశీధర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఏటుకూరుకు చెందిన గుడిపాటి శివనాగేశ్వరరావు, తోకల మల్లి, కోటయ్య అనే ముగ్గురు బేల్దార్ పని చేస్తుంటారు. బుధవారం పని ముగించుకుని ఒకే ద్విచక్రవాహనంపై ఏటుకూరు వెళ్తున్నారు. ఏటుకూరు రోడ్డులోని కమ్యూనిస్టు బొమ్మలు దాటిన తరువాత పత్తిమిల్లుల సమీపంలోకి రాగానే ఏటుకూ రు రోడ్డు నుంచి గుంటూరు వస్తున్న ఎపి 07 డిడి 0834 నంబరు గల కారు మితిమీరిన వేగంతో వచ్చి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వాహనంపై ఉన్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన ముగ్గురుని జీజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాదాస్పదంగా అంజుమన్ కమిటీ సమావేశం

అంజుమన్ సంస్థ క మిటీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఇటీవల ప్రభుత్వం అంజుమన్ కమిటీని ప్రకటించింది. అందులో ఇతర పార్టీల నుంచి టిడిపిలోకి మారిన వారున్నారని, మైనార్టీ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో మంత్రి పుల్లారావుతో సహా పార్టీ నాయకులు ఆ కమిటీని రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో వక్ఫ్‌బోర్డు అధికారులు వారికి బాధ్యతలు అప్పగించలేదు. బుధవారం కమిటీ సభ్యులు అంజుమన్ కార్యాలయంలో మొయినుద్దీన్ అధ్యక్షతన సమావేశమై పలు అంశాలపై చర్చించారు. తామేక మిటీ సభ్యులుగా ప్రకటించుకున్నారు. అయతే వారు బాధ్యతలు స్వీకరించలేదని, అంజుమన్ కమిటీతో వారికి సంబంధం లేదని స్పష్టం చేస్తున్నారు. దీనితో ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వం స్పందించి ఈ వివాదానికి తెర దించాలని మైనార్టీ నాయకులు కోరతున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షలు

గుంటూరు(పాతగుంటూరు): వినుకొండ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షల నిధుల మంజూరుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటె డ్ (ఐఓసీఎల్) సంసిద్ధత వ్యక్తం చేసిందని నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఓసీఎల్ సీఎండీ సంజీవ్‌సింగ్‌ను రాయపాటి ఢిల్లీలో కలిసి సీఎస్ఆర్ నిధుల కింద 15 రోడ్ల నిర్మాణానికి నిధులు ఇ వ్వాల్సిందిగా కోరినట్లు పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయనున్న రూ. 50 లక్షలు, అదనంగా మరో రూ. 50 లక్షలు ఎన్ఆర్‌జీఎస్ నిధులు జతచేసి త్వరలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడతారని ఎంపీ రాయపాటి తెలిపారు.



ఐఓసిఎల్ సీఎండీ సంజీవ్ సింగ్‌కు శాలువా కప్పుతున్న ఎంపీ రాయపాటి

బాలికపై అత్యాచారం కేసులో పదేళ్ల జైలు

గుంటూరు(లీగల్): బాలిక (14)పై అత్యాచారానికి పాల్పడిన యువకుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.6వేలు జరిమానా విధిస్తూ గుంటూరు అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం .. పెదకూరపాడు మండలం కాశిపాడు గ్రామానికి చెందిన గడ్డం రత్తయ్య (23) అదే గ్రామంలో నివసిస్తున్న సోదరి ఇంటికి వెళ్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఆ ఇంటి పక్కనే ఉన్న బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఊరిలో తెలిసిన వ్యక్తుల వద్ద చెప్తూ ఈ విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పగా వారు పసి పిల్ల అని ఇప్పుడు పెళ్లి చేయమని రత్తయ్యను మందలించారు. దీంతో 2015 నవంబర్ 14న సాయంత్రం రత్తయ్య మైనర్ బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రవేశించి బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలిక తల్లి పొలం నుంచి ఇంటికి రాగానే చెప్పింది. ఈమేరకు పెదకూరపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో రత్తయ్య నేరం రుజువు కావడంతో పదేళ్ల జైలు శిక్ష, రూ.6 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ నెల 15న కలెక్టర్ నుంచి ప్రతిభా పురస్కారం అందుకున్న అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కట్టాకాళిదాసు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. అప్పటి సీఐ హనుమంతరావు, ప్రస్తుత అమరావతి సీఐ టి మురళీకృష్ణ కేసు దర్యాప్తు జరిపారు. కోర్టు కానిస్టేబుల్ బి లక్ష్మీనారాయణ, సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడానికి చొరవ చూపారు.

దిగి వచ్చిన.. ధర

గుంటూరులో లారీ ఇసుక రూ.4,500కే లభ్యం

నిర్ణయించిన ధరకు మించి వసూలు చేస్తే చర్యలు

రీచ్‌ల్లో మాఫియా పట్టు సాధించకుండా తనిఖీలు

నిరంతరం దాడులు కొనసాగించాలని కలెక్టర్ ఆదేశాలు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

జిల్లా యంత్రాంగం చేపట్టిన కట్టుదిట్టమైన చర్యలతో ఇసుక ధర దిగి వచ్చింది. ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా తీసుకుంటున్న చర్యలు, క్వారీల్లో ఏకఛత్రాదిపత్యానికి అడ్డుకట్ట వేయడంతో గుంటూరులో ఆరు క్యూబిక్ మీటర్ల ఇసుక లారీ రూ.4,500లకు లభ్యమవుతున్నది. మళ్లీ మాఫియా పట్టు సాధించకుండా చేసేందుకు నిరంతరం మైనింగ్ అధికారులతో కలెక్టర్ కోన శశిధర్ ఇసుక రీచ్‌లను తనిఖీ చేయిస్తున్నారు. జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ఎక్స్‌కవేషన్, లోడింగ్ ఛార్జీలకు మించి ఎవరైనా వసూలు చేస్తుంటే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. ఇదేవిధంగా రవాణా ఛార్జీల వసూళ్ల పైనా ఒక కన్నేసి ఉంచడంతో ఇసుక ధర తగ్గుముఖం పట్టింది. నెల క్రితం వరకు జిల్లాలో లారీ ఇసుక ధర రూ.6,500లకు పైగా విక్రయించారు. అప్పట్లో కొంతమంది రాజకీయ నాయకుల అనుచరులు ఇసుక క్వారీలను వారి చెప్పుచేతల్లో పెట్టుకొని ఇష్టానుసారంగా తవ్వకం, లోడింగ్ ఛార్జీలను వసూలు చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు సీరియస్ అయి ఎక్కడా గుత్తాధిపత్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌ని ఆదేశించారు. ప్రభుత్వం ఇసుకని ఉచితం చేసిందని, ప్రజలు కేవలం లోడింగ్, ఎక్స్‌కవేషన్, ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. ఆ మేరకు మైనింగ్, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఖరిని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిందేదో జరిగిపోయింది. ఇకపై రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో ఇసుక రేవులు ఉండటానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. బోట్స్‌మెన్ క్వారీల్లో మూడు క్యూబిక్ మీటర్ల ఇసుకకు రూ.400, ఓపెన్ ఎక్స్‌కవేషన్ క్వారీల్లో రూ.300, పట్టాభూముల్లో ఇసుకమేటల తొలగింపునకు రూ.150 మాత్రమే వసూలు చేసేలా చర్యలు చేపట్టారు. దీంతో ఇసుక ధర తగ్గుతూ వచ్చింది. జిల్లా కేంద్రానికి మునుగోడు, మున్నంగి, కస్తల తదితర క్వారీల నుంచి ప్రస్తుతం ఇసుక లారీలు వస్తోన్నాయి. రూ. 4,500లకే వినియోగదారుడు కోరుకున్న చోటకు తీసుకొచ్చి ఇసుక డంపింగ్ చేస్తున్నారు. రాయపూడి ఇసుక క్వారీ రెండు రోజుల్లో ప్రారంభమౌతుందని, దాంతో జిల్లా కేంద్రంలో కేవలం రూ.4 వేలకే లారీ ఇసుక లభిస్తుందని మైనింగ్ గుంటూరు డివిజన్ ఏడీ శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. తాము మూడు రోజులుగా కోనూరు, కస్తల, మున్నంగి, అన్నవరం, వల్లభాపురం తదితర క్వారీలను తనఖీ చేసి అక్కడ ఎంత ధర వసూలు చేస్తున్నారనే దానిని పరిశీలించామని, ఎక్కడా అధిక ధరలు వసూలు చేయడం లేదన్నారు.

సీసీ కెమెరాలతో నిఘా: కోన శశిధర్



ఇసుక లారీలు జిల్లా సరిహద్దులు దాటిపోకుండా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం. బోర్డర్ చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలను అమర్చాం. దీని వల్ల ఇసుకని ఎవరైనా జిల్లా దాటిస్తే ఇట్టే తెలిసిపోతుంది. అలానే బల్లకట్టులపై కూడా నిఘా పెట్టాం. జిల్లాలో ఎక్కడెక్కడ బల్లకట్టులున్నాయి, వాటి మీదగా వాహనాల కదలికలపై ఒక కన్నేసి ఉంచాల్సిందిగా ఆదేశాలు జారీ చేశాం. సాధ్యమైనంత ఎక్కువ క్వారీలు, పట్టాభూముల్లో ఇసుక తవ్వకాలు జరిగేలా చూడటం ద్వారా సప్లైని పెంచి ధర దిగి వచ్చేలా చర్యలు తీసుకున్నాం. హరిత ట్రిబ్యూనల్‌లో నమోదైన కేసుపై తీర్పు వస్తే ఇసుక ధర మరింత తగ్గేందుకు అవకాశం ఉంటుంది.

మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలి

శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు



శివాలయం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న శాసన సభాపతి డాక్టర్ కోడెల

నరసరావుపేట : వినాయక చవితి రోజున మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రాదరావు పిలుపు నిచ్చారు. పాతూరులోని శ్రీ గంగా పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను కోడెల శివప్రసాదరావు బుధవారం పరిశీలించారు. ఆలయ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆలయాన్ని శృంగేరి పీఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. తొలుత శ్రీభీ మలింగేశ్వర స్వామిని దర్శించుకొని కోడెల ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, కౌన్సిలర్ బత్తుల సరస్వతి, మద్ది బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

గుంటూరు(విద్య): విద్యార్థి సంఘాల ముసుగులో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై దౌర్జాన్యాలకు నిరసనగా గురువారం నిర్వహించే ప్రైవేటు పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఏపీ ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల సంఘం(అపుస్మా), ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్ఏ) రాష్ట్ర నాయకులు పీజేఎన్ ధన్, మేకల రవీంద్రబాబు, చేబ్రోలు శ్రీనివాసరావు, బత్తుల వెంకటరావు వేర్వేరు ప్రకటనల్లో పిలుపునిచ్చారు. కుటుంబ కారణాల వల్ల ఒక విద్యార్థిని కర్నూలులో మరణించిదని, దీనికి స్కూల్ యాజమాని బాధ్యుడంటూ విద్యార్థి సంఘాల ముసుగులో దాడిచేశార ని వారు ఆరోపించారు. ఎన్నో వ్య యప్రయాసల కోర్చి పాఠశాలలు ని ర్వహిస్తున్నామని అకారణంగా దాడులు చేస్తే పాఠశాలలు నిర్వహించలేమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తమకు రక్షణ కల్పించాలని కోరారు. బంద్‌ను విజయవంతం చేయాలని సంఘ నాయకుడు నాయుడు చక్రనాగ్, గౌరవాధ్యక్షుడు తులసి విష్ణుప్రసాద్, కె.శ్రీకాంత్ బాబు, ఎండి మున్ను, కాటూరి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన

అమరావతి: స్థానిక గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి బుధవారం పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించారు. బుధవారం కాన్వెంట్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక అభివృద్ధి సమన్వయకర్త జ్యోతి నాలయ్య పాల్గొని రాజ్యాంగ ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ఆర్టికల్ 14 నుంచి 35 వరకు మరియు ఆదేశ సూత్రాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో సర్పంచ్ విధులను, బాధ్యతలను వివరించారు.

కార్యక్రమానికి సిస్టర్ అరుణజార్జి అధ్యక్షత వహించగా రాజకుమార్, జాన్ అరుల్ దాసు, సిస్టర్ ఉష, ప్రియాంకలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

తుళ్లూరు: ఆంధ్ర కేసరి బిరుదాంకితులు, ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకలను బుధవారం రాజధానిలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, తుళ్లూరు సీఆర్‌డీఏ ఆఫీసులో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో వెన్నుచూపని వీరుడు, బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన వ్యక్తి ప్రకాశం పంతులని ఎంపీడీవో మోహన్‌రావు, ఓఎస్డీ వసంతరావు పేర్కొన్నారు. నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. కార్యక్రమంలో సీఆర్‌డీఏ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



తుళ్లూరు సీఆర్‌డీఏలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఓఎస్డీ వసంతరావు

అమరావతిలో..

అమరావతి: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలను మండల పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా మండల పరిషత్ కార్యాలయంతో పాటు తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలో ఘనంగా జరిగాయి. బ్రిటీష్ వారికి ఎదురొడ్డి పోరాడిన ప్రకాశం పంతులు రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేశారని ఆయన అడుగు జాడలలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్డీవో రాజగోపాల్, తహసీల్దార్ భాస్కరరావులు అన్నారు.

కార్యక్రమంలో మునగోడు పీఏసీఎస్ అధ్యక్షుడు శౌరయ్య, బలరాం, ఎం వెంకట్రావు, సోమశేఖర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అమరావతిలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఎమ్డీవో రాజగోపాల్ నుంచి వివరాలు తెలుసుకుంటున్న జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య

అభివృద్ధి కార్యక్రమాలపై జడ్పీ సీఈవో ఆరా

అమరావతి: మండల పరిధి గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్యంపై జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య ఆరా తీశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఎమ్డీవో రాజగోపాల్, ఈవోపీఆర్డీ శివరామయ్యలను గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాలను గురించి, రుణ మేళాలో హాజరైన నిరుద్యోగ అభ్యర్థుల గురించి అడిగి తెలుసుకున్నారు.

తాడికొండలో...

తాడికొండ: తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో సోమేపల్లి వెంకటసుబ్బయ్య బుధవారం సాయంత్రం ఆకస్మికంగా పర్యటించారు. అమరావతి నుంచి గుంటూరు వెళ్తూ మార్గ మధ్యలో తాడికొండ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. సాధారణ రికార్డులు పరిశీలించి సిబ్బంది డ్యూటీ చార్ట్‌లను పరిశీలించారు. మండలంలో ఎంతమంది కార్యదర్శులు ఉన్నారు.. సిబ్బంది పనితీరు ఎలా ఉంది... ఆరా తీశారు. క్రెడిట్ క్యాంప్ ఎలా జరిగిందని సూపరింటెండెంట్ శారదను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి: తహసీల్దార్

తాడికొండ: ప్రతి విద్యార్థి విద్యను ఇష్టపడి చదవడం వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తాడికొండ తహసీల్దార్ జి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌వీవీ హైస్కూల్లో విద్యార్థులకు త్రిభాషా నిఘంటువుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డీఎస్ఆర్ స్నేహితుల బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత గురువులను పూజించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని గురువు ఎల్లప్పుడూ ఆకాంక్షిస్తారన్నారు. ఏదైనా ఒక పుస్తకాన్ని కొన్నప్పుడు దాన్ని దాచిపెట్టుకోవడం కన్నా చదువుకోవడం వలన దాని విలువ తెలుస్తుందన్నారు. ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెంచుకోవడం వలన సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. త్రిభాషా నిఘంటువులు ఎస్‌వీవీ హైస్కూలు, జీవీకే బాలికల పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

కార్యక్రమంలో డీఎస్ఆర్ స్నేహితుల బృందం సంపత్, నూతలపాటి గోపి, మువ్వా వేణు, శివ, ఎస్ రామారావు, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పేద రైతు కుటుంబానికి సాయం అందజేత

పెదకాకాని: అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఉప్పలపాడుకు చెందిన రైతు శ్రీనివాసరావు భార్య శ్రీలక్ష్మికి రూ. 1.21 లక్షల చెక్కును పెదకాకాని తహసీల్దార్ ఇ కిషోర్ బుధవారం అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ నల్లగొర్ల శ్రీనివాసరావు గత ఏడాది పొలాలు పండక అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని గత ఏడాది రూ. ఒక లక్ష 10 వేలు అందించామని, ప్రస్తుతం ఈ చెక్కును అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు సర్పంచ్ కర్నాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రి గోల్డ్ బాధితుల బస్సు యాత్రపై పోస్టర్ ఆవిష్కరణ

పెదకాకాని: అగ్రిగోల్డ్ బాధితుల బస్సు యాత్రపై బుధవారం పెదకాకానిలో సీపీఐ నాయకులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో రూ. 19 లక్షల 80 వేల మందికి పరిహారం అందించాల్సి ఉందని, దీనిపై పోరాడతామన్నారు. కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి రంగారెడ్డి, సంగీతరావు, ఉప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రుణ మేళాలో బ్యాంక్ అధికారులకు దరఖాస్తులు అందజేస్తున్న నిరుద్యోగులు

రుణ మేళాకు విశేష స్పందన

అమరావతి: వివిధ కార్పొరేషన్‌ల ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం కల్పించేందుకు బుధవారం నిర్వహించిన క్రెడిట్ క్యాంప్‌లో మండల పరిధి గ్రామాల నుంచి 900 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్‌ల ద్వారా మండల పరిధిలో 350 మందికి రుణ సదుపాయం కల్పించేందుకు అధికారులు క్యాంప్‌ను నిర్వహించారు. తమకు రుణాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకునేందుకు ఉదయం 9 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయం వద్ద యువతీ యువకులు బారులు దీరారు. మండల పరిధిలోని గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేసి బ్యాంకు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్డీవో రాజగోపాల్, ఈవోపీఆర్డీ శివరామయ్యలు పాల్గొన్నారు.

న్యాయం దృష్టిలో అందరూ సమానమే

మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి భవానీ



సమావేశంలో మాట్లాడుతున్న మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి భవానీ

తాడికొండ: న్యాయం దృష్టిలో పేద, గొప్ప, అనే తేడా లేదని, అందరూ సమానమేనని మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి భవానీ అన్నారు. తాడికొండలో బుధవారం సాయంత్రం గ్రామస్థులకు న్యాయం-చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్జి భవానీ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల వారికి న్యాయ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి న్యాయంపై వారికి అవగాహన కల్పించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక న్యాయాలు కల్పించడం కోసం ఉచిత న్యాయ సలహాలను అందిస్తున్నామన్నారు. వార్షిక ఆదాయం రూ. లక్ష లోపు ఉన్నవారు ఉచిత న్యాయ సలహా పొందవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ స్త్రీలు, వికలాంగులు, పిల్లలు, ప్రకృతి విపత్తుల్లో చిక్కుకున్న వారు పారిశ్రామిక కార్మికులు, మానసిక స్థితి సరిగా లేనివారికి ఉచిత సేవలు అందిస్తామన్నారు. అసైన్డ్ భూములు అమ్మడంకానీ, కొనడం కానీ చేయరాదన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ షేక్ రిజ్వానా, మంగళగిరి బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ టి రోశయ్య, ప్రధానకార్యదర్శి కె రమేష్, పోలీస్ శాఖ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

వైసీపీతోనే సంక్షేమ కార్యక్రమాలు

- రావి వెంకటరమణ

అమరావతి: కులమతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే వైసీపీకి మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఉందని వైసీపీ పొన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావి వెంకటరమణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అమరావతిలో నిర్వహించిన మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో వెంకటరమణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు మంగిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రానున్న ఎన్నికలలో వైసీపీ అధికారం ఇస్తే నవరత్నాలు పథకం ద్వారా పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు. వైసీపీ వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి కావటి మనోహరనాయుడు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన రావాలంటే జగన్‌ను ముఖ్యమంత్రి చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.

కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మంగిశెట్టి కోటేశ్వరరావు, మేకల హనుమంతరావులతో పాటు మండల పరిధి గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌లో 130 కేసుల పరిష్కారం

అమరావతి: పెదకూరపాడు, అమరావతి మండలాల పరిధిలో బుధవారం స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో నిర్వహించిన విద్యుత్ అదాలత్‌కు 120 మంది తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించుకున్నారు. వాటిలో అమరావతి మండలంలో 70 మంది బిల్లు అధికంగా నమోదైందని పిర్యాదు చేయగా వారికి రూ. 4 లక్షలు బకాయి ఉండటంతో రూ.1.5లక్షలు తగ్గించి మిగిలిన సొమ్మును చెల్లించాలని నిర్ణయించారు. పెదకూరపాడు పరిధిలో 50 మంది రూ.3 లక్షలు చెల్లించాల్సి ఉండగా ఒక లక్ష రూపాయలు తగ్గించి మిగిలిన సొమ్మును చెల్లించాలని నిర్ణయించారు. రెండు రోజులలో నిర్ధారించిన సొమ్మును చెల్లించాలని వినియోగదారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఏవో ఆనందకుమార్, ఏడీ ఏ శ్రీనివాసరావు, పెదకూరపాడు, అమరావతి ఏఈలు చిలకరాజు, నాగరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

46మండలాల్లో 17.3 మి.మీ. సగటు వర్షపాతం

● **ముప్పాళ్లలో అధికం**

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో బుధవారం ఉదయం 8 గంటల వరకు 46మండలాల్లో 17.3 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ముప్పాళ్ల మండలంలో అధికంగా 62.6 మి.మీ., తక్కువగా తెనాలిలో 1.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మి.మీ. వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 23 తేదీ ఉదయం 8 గంటల వరకు 117 మి.మి. వర్షం కురవాల్సి ఉండగా 135.8 మి.మీ. కురిసి 16 శాతం ఎక్కువగా ఉంది. గుంటూరు, ప్రత్తిపాడు, పొన్నూరు, పెదకూరపాడు, తాడికొండ, చిలకలూరిపేట, తాడేపల్లి, భట్టిప్రోలు, కారంపూడి, దుగ్గిరాల, కాకుమాను, దుర్గి, కొల్లూరు, మాచవరం, నూజెండ్ల, తుళ్లూరు మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురం మండలంలో 122 శాతం వర్షపాతం నమోదైంది.

బీసీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

గుంటూరు(విద్య): బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిజాంపట్నంలో నూతనంగా ఏర్పాటుచేసిన గురుకుల బాలికల పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మోర్ల సుబ్బయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మత్స్యకారులు, వెనుకబడిన, షెడ్యూల్డ్, షెడ్యూల్డ్ తెగలు, అనాథ బాలికలకు సీట్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. 2017-18 విద్యాసంవత్సరంలో 5వ తరగతి, 6వ తరగతి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం సెల్ నం: 99496 63180, 98665 59636లలో సంప్రదించాలని సూచించారు.

31న ఇండో ఆఫ్రికన్ సదస్సు



సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వైస్‌చాన్సలర్ ఆచార్య రాజేంద్రప్రసాద్ తదితరులు

ఏఎన్‌యూ: అంతర్జాతీయ ఇథియోపియా శాఖ, ఏఎన్‌యూ ఫార్మసీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 6వ ఇండో-ఆఫ్రికన్ సదస్సు ఈ నెల 31న జరుగుతుందని ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. ప్రమీలారాణి తెలిపారు. 'ఫార్మాస్యూటికల్‌లో సవాళ్లు' అంశంపై సదస్సు జరుగుతుందని తెలిపారు. బుధవారం సదస్సు బ్రోచర్‌ను వైస్‌చాన్సలర్ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, ప్రిన్సిపాల్ ఆచార్య నూర్‌బాషా అబ్దుల్, ఆచార్య విక్టర్‌బాబు, సదస్సు కో ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ చెన్నుపాటి తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: వర్సిటీ దూరవిద్యా కేంద్రం పరిధిలో ఈ ఏడాది మే నెలలో జరిగిన పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. ఎమ్మెస్సీ మేథమేటిక్స్, ఎంసీఏ, ఎమ్మెస్సీ ఫిజిక్స్ పరీక్షలకు సంబంధించి రీవ్యాల్యూయేషన్‌కు దరఖాస్తులను ప్రతి పేపర్‌కు రూ. 960 వంతున సెప్టెంబర్ 4 లోగా ఫీజు చెల్లించాలన్నారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	91.00,99.00,110.00
చికెన్ విత్ స్కిన్	176.00
చికెన్ స్కిన్‌లెస్	186.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	84.00
రిటైల్ లైవ్	99.00
విత్‌స్కిన్	139.00
స్కిన్‌లెస్	163.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో గురువారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 34 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 34-26, తెనాలి 34-26, మాచర్ల 34-25, బాపట్ల 34-27, నరసరావుపేట 33-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి గురువారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ)- 0, రాత్రి 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 22, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 0, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 0, రాత్రి 8.30 - గుంటూరు- చెన్నై- సూపర్‌లగ్జరీ - 0 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.20 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం బుధవారం నాటికి 500.20 అడుగులు ఉంది. ఇది 115.62 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 367 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 608 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జుసాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 608 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 782.30 అడుగులు ఉంది. ఇది 21.25 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.70 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 3.70 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి నీటి ప్రవాహం నిలిచిపోయిందన్నారు. పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 5,527 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమ డెల్టాకు బుధవారం విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 5527 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 11.0 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 280 క్యూసెక్కుల నీరు, తూర్పు కాల్వకు 404, పశ్చిమ కాల్వకు 203, నిజాంపట్నం కాల్వకు 319, రేపల్లె కాల్వకు 1187, కొమ్మమూరు కాల్వకు 2840 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

పసుపు విక్రయాలు నిల్

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డుకు బుధవారం రైతులెవ్వరూ రాకపోవడంతో ఎలాంటి క్రయ విక్రయాలు జరుగలేదు.

60,089 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, ఆంధ్రజ్యోతి: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి బుధవారం 59,405 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 60,089 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 24,614 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో బుధవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 1,200, గరిష్ఠంగా రూ. 7,700, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,700, రూ. 11,000, తెల్లకాయలు రూ. 700, రూ. 4,700, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,000, రూ. 8,100, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,500, రూ. 8,300, ఏసీ తెల్లకాయలు రూ. 2,000, రూ. 3,500 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో బుధవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 1500 నుంచి రూ.1800 . పండుకాయ, సన్న రకం రూ.1000 నుంచి రూ. 1400 ధరలు పలికాయి.

మట్టిగణపతే మహా గణపతి..




పర్యావరణ పరిరక్షణకు వినాయక చవితికి మట్టి విగ్రహాలను పూజించాలని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఇచ్చిన పిలుపునకు ప్రజలు స్పందిస్తున్నారు. నరసరావుపేటలోని సాయినగర్‌లో శ్రీసాయిరామ్ టవర్స్‌లో ఐదడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. విజయవాడలోని పెనమలూరు నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని కొనుగోలు చేసినట్లు విగ్రహ దాత కేవీఎల్ తెలిపారు. (నరసరావుపేట)



రెంటచింతలలోని వడ్డెర బావి వద్ద పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన మట్టిగణపతి (రెంటచింతల)

సంధ్యా సమయం.. అరుణ వర్ణ శోభితం..



గుంటూరులో బుధవారం సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా అరుణ వర్ణంతో ప్రకాశించింది. చిత్రకారుడి కుంచె నుంచి జాలువారిన అందమైన పెయింటింగ్‌లా దర్శనమిచ్చింది. నగరవాసులు ఆనందంతో ఈ సుందర దృశ్యాన్ని తిలకించారు. - ఫొటో:వీవీఆర్ ఉమామహేశ్వరరావు, గుంటూరు

జిల్లా స్కూల్ గేమ్స్ జట్ల ఎంపిక



జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో స్కూల్ గేమ్స్ కార్యదర్శి చిరంజీవి తదితరులు

గుంటూరు (క్రీడలు): జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో బుధవారం జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ -14, 17 బాలబాలికల బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, ఫెన్సింగ్ జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వై.వి.చిరంజీవి తెలిపారు. ఎంపిక పోటీలను డీఎస్‌డీవో రమేష్‌బాబు ప్రారంభించగా, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి చిరంజీవి, సహాయక కార్యదర్శులు ఎంవీ సుబ్బారావు, పురుషోత్తం, కోటేశ్వరరావు, సాయి, ఖో ఖో పూర్వ కోచ్ రావ్ కిషోర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కొండయ్య, వినయ్, కరీముల్లా, సత్యం, సురేష్, గోపి, నాగేశ్వరరావు, సాంబశివరావు, ఏఎంజీ రాజు, నందకుమార్, హనుమంత్, స్టాలిన్, సంగీత బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారుల వివరాలు..

బాక్సింగ్ అండర్- 17 బాలుర విభాగంలో పి.పవన్‌కల్యాణ్, ఐఎస్ వి.మణికంఠ, జి.బెనర్జీ, జే.పవన్, టి.కల్యాణ్, సాయిరాం, ఇమ్మానియేలు, జి.అక్షయ్, ఇ.చందు, పి.వంశీకృష్ణ. బాలికల విభాగంలో జి.ప్రవల్లిక, హేమలత, అనూష, సాహితి, శ్రీలత, లక్ష్మి ప్రియయాదవ్, శిరీష, బిందు మాధవి, తేజస్విని ఎంపికయ్యారు. అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కల్యాణ్, సంజయ్‌బాబు, ఇమ్మానియేలు, తరుణ్, పృద్వీరాజు, అనంతబాబు, శివకృష్ణ, మౌలాలి, రాకేష్, బాక్సింగ్ అండర్ -14 బాలుర విభాగంలో కృష్ణనాయక్, భగవాన్ నాయక్, కార్తీక్, కృష్ణమూర్తి నాయక్, పవన్‌కుమార్, పూర్ణవెంకట్, గోపిచంద్, హసన్‌ఖాన్, టేబుల్ టెన్నిస్ అండర్ -14 బాలుర విభాగంలో విషాల్ వర్ధన్, ఎన్.నరసింహారావు, బి.శ్రీమణికంఠ, బి.కార్తీక్‌బాబు, బి.జ్ఞానేశ్వర్, బాలికల విభాగంలో ఆర్. మమత, కె.మోనిక, డి.రత్నజాయ్ ఎంపికయ్యారు. అండర్ -17 టేబుల్ టెన్నిస్ బాలుర విభాగంలో బి.ప్రసన్నకుమార్, సీహెచ్ ప్రణవ్, సూరజ్, అనిల్‌కుమార్, ఎం.తనోజ్‌సాయి, బాలికల విభాగంలో పి.అనిత, ఎస్కే మైమున్నిసాబేగం, పి.వసుంధర, ఎం.అనురాధ, పి.మోనిక ఎంపికయ్యారు. అండర్ -14 బాలికల పెన్సింగ్ విభాగంలో సీహెచ్ నేహ, సీహెచ్ భాగ్యలక్ష్మి, వి.మెర్సిరాణి, పి.ధన్యశ్రీ, కె.రత్నకుమారి, వై.హర్షిత, ఎ.పావని, టి.లక్ష్మీత్రివేణి, ఎస్కె ఫర్హానా, శ్రీవల్లి, ఎం.వెంకటప్రీతి, వి.ఈశ్వరి, బాలుర విభాగంలో తనీష్, సీహెచ్ విజయకుమార్, సీహెచ్ సాల్మన్‌రాజు, ఎం.ఇసోజ్, ఎన్.సువర్ణరాజు, ఉమామహేశ్వరరావు, ఎస్కె ఇమామ్, ఎం.రామ్‌సాయితేజ్, సయ్యద్ కరీముల్లా, ఎం.నవీన్, ఎస్.సత్యనారాయణ ఎంపికయ్యారు.

ఈ-నామ్ అమలుకు సహకరించాలి

● మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనంద్ ● వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్‌లతో సమావేశం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ విధానం అమలుకు జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు సహకరించాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనం ద్ విజ్ఞప్తిచేశారు. బుధవారం మధ్యాహ్నం గుంటూరు మిర్చియార్డులో జిల్లాలోని వ్యవ సాయ మార్కెట్ కమిటీల చైర్మన్‌ల సమా వేశం జరిగింది. సమావేశానికి మిర్చియార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి శామ్యూల్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే నెల ఒకటో తేదీ నుంచి గుంటూరు, తెనాలి, దుగ్గిరాల, పిడుగురాళ్ల మార్కెట్ కమిటీల్లో ఈ-నామ్ విధానం అమలు జరుగుతుందన్నారు. దీనినుంచి ఎవ్వరూ తప్పించుకోవడానికి వీల్లే దని స్పష్టం చేశారు. లావాదేవీలన్నీ ఎలక్ట్రానిక్ పద్ధతిపైనే జరుగుతాయని, ఇందుకోసం చైర్మన్‌లు సహకరించాలని ఆయన కోరారు. దుగ్గిరాల యార్డులో కమీషన్ ఏజంట్ల వ్యవస్థ లేకపోవడం అభినందనీయమని, అయితే అక్కడ చెల్లింపులు ఆన్‌లైన్‌లోకి తీసు కురా వాలన్నారు. తెనాలిలో ఈ-నామ్ అమ లుపై విముఖత ఉన్నప్పటికీ అమలు చేయాల్సిందేనని చెప్పారు. ఈనామ్ వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. గుంటూరు యార్డుని కేంద్రప్రభుత్వం మోడల్ మార్కెట్‌గా గుర్తించిందని తెలిపారు.

మిర్చియార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ 2014 నుంచి లింకు రోడ్లకు అనుమతులు రాలేదని, వాటికి రీవాలిడేషన్ చేయాలన్నారు. యార్డుల తరపున వెటర్నరీ క్యాంపులను తిరిగి నిర్వహించాలన్నారు. బడ్జెట్‌లో చైర్మన్‌ల పాత్ర ఉండేలా చూడాలని కోరారు. రైతులకు రైతుబంధు పథకం వర్తింపు చేయాలని, కౌలు రైతులు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా చూడాలన్నారు. భూసా ర పరీక్షలు, సేంద్రీయ ఎరువులు విని యోగంపై రైతులకు అవగాహన కలిగిం చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రైతుల ఉప యోగార్థం ఎరువులు, విత్తనాలు, యంత్ర సామగ్రిని యార్డుల ద్వారా కొనుగోలు చేయా లన్నారు. రైతుల పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ చేయాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలన్నారు. సమావేశం అనంతరం కమిషనర్ శామ్యూల్‌ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యార్డు చైర్మన్లు మాదల వెంకటేశ్వరరావు (పొన్నూరు), బెల్లం కొండ నరసింహారావు (తాడికొండ), మునగా నిమ్మ య్య (పిడుగురాళ్ళ), వేములపల్లి సుబ్బా రావు (రేపల్లె), పి.ఆంజనేయరాజు, మాదిన ఆంజనేయులు, విడదల లక్ష్మీనారాయణ, యా గంటి మల్లికార్జునరావు, షేక్ మహ్మద్ యా కూ బ్, జొన్నలగడ్డ విజయబాబు, గుంటూరు యా ర్డు కార్యదర్శి ఎం. దివాకర్, వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, డైరెక్టర్లు, బాణావత్ రాజీ, బండ్లమూడి జ్యోతికుమార్, మన్నవ వెంకటేశ్వరరావు, గుడిమెట్ల దయారత్నం పాల్గొన్నారు.



ఏఎంసీ చైర్మన్‌లతో సమావేశమైన శామ్యూల్ ఆనంద్, హాజరైన యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు

డెంగీ అనుమానిత కేసులు వస్తే సమాచారం ఇవ్వండి

● ప్రైవేటు వైద్యులకు ప్రభుత్వం ఆదేశాలు

గుంటూరు (మెడికల్): జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలలు, నర్సింగ్ హోమ్‌ల్లో చేరిన డెంగి అనుమానిత కేసుల సమాచారాన్ని సంబంధిత ప్రైవేటు డాక్టర్లు తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి తెలియజేయాలని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డెంగీ అనుమానిత కేసుల్లో వ్యాధి నిర్ధారణకు రక్తం, సీరం నమూనాలను గుంటూరు వైద్య కళాశాలలోని మైక్రోబయాలజీ విభాగానికి పంపాలని ఆమె సూచించారు. జీఎంసీ డెంగీ కేసులకు సెంటినల్ సర్వైలెన్స్ సెంటర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పారు. డెంగీ నిర్ధారణకు కొన్ని పరీక్షలు చేసి మాత్రమే నిర్ధారించాలని ఆమె సూచించారు. రోగి సీరం నమూనాను ఎన్ఎస్1 ఎలీసా పరీక్ష ద్వారా, ఐజీఎం యాంటీబాడీ టైట్రేషన్, పాలిమర్ చైన్ రియాక్షన్ (పీసీఆర్) పరీక్ష నిర్వహించాలని కోరారు. అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, విశాఖ, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో డెంగీ కేసులు నమోదవుతున్నట్లు సమాచారం ఉందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కూడా డెంగీ జ్వరాల నివారణకు ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పూనం మాలకొండయ్య ఆదేశించారు.

కేన్సర్ వార్డును 'నాట్కో' నిర్మించడం అభినందనీయం

● తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా

గుంటూరు (మెడికల్): నాట్కో ట్రస్ట్ ఆర్థిక వితరణతో ప్రభుత్వాస్పత్రిలో చేపట్టిన నూతన కేన్సర్ వార్డు అందుబాట్లోకి వస్తే పేద రోగులకు మెరుగైన వైద్యసేవలు లభిస్తాయని గుంటూరు తూర్పు శాసన సభ్యుడు మహమ్మద్ ముస్తఫా అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ చాంబర్‌లో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, ఆర్ఎంవోలు డాక్టర్ రమేష్, డాక్టర్ ఆదినారాయణ, నాట్కో ట్రస్ట్ ప్రతినిధి వెంకట సత్యస్వాతి తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. నాట్కో ట్రస్ట్ అందజేస్తున్న రూ.16.50 కోట్లతో జీజీహెచ్ ఆవరణలో కేన్సర్ యూనిట్‌ను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. మారుతున్న జీవనశైలి, సమాజ పరిస్థితుల దృష్ట్యా కేన్సర్ వ్యాధులు పెరుగుతున్నట్లు ఎమ్మెల్యే ముస్తఫా తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో జీజీహెచ్‌లో ఆధునిక కేన్సర్ యూనిట్ అందుబాట్లోకి వస్తే రోగులకు మేలు జరుగుతుందన్నారు. కేన్సర్ వార్డుతో పాటు నాట్కో సంస్థ చిన్న పిల్లల వార్డును కూడా ఆధునీకరించి కొత్త వార్డు మాదిరిగా రూపొందిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, ఎమ్మెల్యే, సత్య స్వాతి తదితరులు కేన్సర్ వార్డు నిర్మాణ పనుల పురోగతి పరిశీలించారు. నిర్మాణ పనులకు విద్యుత్తు సరఫరాలో ఆటంకం కలగకుండా ప్రభుత్వం జనరేటర్ కూడా మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం ముస్తఫా ఆర్ఎంవో రమేష్‌తో కలసి పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. ఓపీ విభాగంలో మందులిచ్చే గది వద్ద రోగులు కిక్కిరిసి ఉండటం, అక్కడ ఫ్యాన్లు కూడా లేకపోవడంతో ముస్తఫా అసహనం వ్యక్తం చేశారు. ఫ్యాన్లు ఏర్పాటు చేసి రోగులకు సాంత్వన కలిగించాలని అధికారులకు సూచించారు.


ఎమ్మెల్యే ముస్తఫా, డాక్టర్ రాజునాయుడు, నాట్కో ప్రతినిధి స్వాతి తదితరులు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

లాలాపేట: విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుంటూరు టౌన్ -1 ఏడీఈ సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. లాంచెస్టర్ రోడ్డు, మంత్రివారి బజారు, బారాయిమాంపంజా, చౌత్రా సెంటర్, హస్తంబీడీ ఏరియా, సంగడిగుంట 1, 2, 3, 4 లైన్‌లు, రెడ్లబజారు, రజాక్‌బజార్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్రకేసరికి ఘన నివాళులు

లాలాపేట: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం ఎన్‌టీఆర్ ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం నిర్వహించారు. రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి, డిప్యూటీ సీటీఎంలు వాణిశ్రీ, వెంకటేశ్వరరావు, డిపో మేనేజర్‌లు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ బీద కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు తన స్వయం కృషితో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రకాశం జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్‌లు కెఎం రెడ్డి, శివరామ్, ఏటీఎం వీవీ సుబ్బారావు, కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

● ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ జయభారతరావు, పలువురు అధికారులు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఈ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో, రాజకీయాల్లో ప్రకాశం పంతులు తనదైన ముద్ర వేశారన్నారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఆయన చూపిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్, డీఈ ఆర్మ్‌స్ట్రాంగ్, ఏవో రమేష్, ఏఈలు సుబ్బరామమ్మ, అంజమ్మ, ఎస్ శ్రీనివాస్ తదితరులున్నారు.


ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆర్ఎం శ్రీహరి తదితరులు

'ప్రకాశం పంతులు జీవితం నేటి నేతలకు ఆదర్శం'

గుంటూరు (మెడికల్): రాజకీయాల్లో నీతి, నిజాయతీలకు నిలువెత్తు రూపంగా వెలుగొందిన ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం నేటి రాజకీయ నేతలకు ఆదర్శనీయమని గుంటూరు తూర్పు శాసన సభ్యుడు ముస్తఫా తెలిపారు. ప్రకాశం పంతులు 145వ జయంతి కార్యక్రమం ప్రభుత్వాస్పత్రిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి మినిస్టీరియల్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎ మ్మెల్యే ముస్తఫాతో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బారావు, ఆర్ఎంవోలు రమేష్, ఆదినారాయణ తదితరులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శుశ్రుతహాల్‌లో జరిగిన జయంతి కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. బ్రిటిషు వారి తుపాకులకు ఎదురుగా గుండెను చూపి కాల్చమన్న ధైర్యశాలి ప్రకాశం పంతులు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బీ ప్రవీణ్‌కుమార్, మినిస్టీరియల్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపీ జ్యోతిబాబు, డక్కుమళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రకేసరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా

'గృహ నిర్మాణ పథకంలో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలి'

గుంటూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో ముస్లిం మైనార్టీలకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి డిమాండ్ చేశారు. ఎంహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం మహాధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలీ హాజరై సంఘీభావాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ మూడేళ్ళలో రాష్ట్రంలో ఒక్క ఇల్లు నిర్మించని టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు అందరికీ ఇళ్ళు నిర్మిస్తామని చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాజీ షహీద్, షేక్ ముస్తఫా, చెన్నకేశవులు, వరప్రసాద్, నాగుల్‌మీరా, బాషా, డాక్టర్ షేక్, జిలాని, సిద్ధిక్ తదితరులున్నారు.

ఆర్‌ఎంపీలకు గుర్తింపు హర్షణీయం

గుంటూరు (మెడికల్): రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపీ వైద్యులకు గుర్తింపు ఇచ్చేందుకు ప్రభుత్వం జీవో నెంబర్: 465 విడుదల చేయడం హర్షణీయమని తెలుగునాడు కమ్యూనిటీ పారామెడి క్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొత్తపేటలోని సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన విజయోత్సవాల్లో ఆయన ప్రసంగించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రవిచంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. 40 ఏళ్లుగా తమకు గుర్తింపు ఇవ్వాలని ఆర్ఎంపీలు చేస్తున్న పోరాటానికి సీఎం చంద్రబాబు తెరదించారని, అందరికీ గుర్తింపు ఇచ్చేందుకు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు జీవో జారీ చేయడం ప్రశంసనీయమని శ్రీనివాసరావు తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎండీ అబ్దుల్ సత్తార్ ప్రసంగిస్తూ టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు తమకు గుర్తింపు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు టీ హనుమంతరావు, వైవీఎస్ఆర్‌పీ శాస్త్రి, ఎస్ మనోహరన్, టీ నరసింహారావు, బీ శ్రీనివాసరావు, అనిల్, రత్నకుమార్, రమాదేవి, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్ల పోరాట ఫలితమే ఆర్‌ఎంపీలపై ప్రభుత్వ నిర్ణయం...

సంగడిగుంట: ఆర్ఎంపీలకు ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై ఏపీ ఆర్ఎంపీ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ 40 ఏళ్ల పోరాట ఫలితమే ప్రభుత్వ నిర్ణయమన్నారు. బుధవారం సంగడిగుంటలోని టీడీపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ కార్యాలయానికి వచ్చిన వారు పార్టీ ఇన్‌చార్జ్ మద్దాళి గిరిధర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య, సంక్షేమ పథకాల్లో ఆర్ఎంపీలు చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సిద్దార్థ, చిలకా వెంకటేశ్వరరావు, డీ రామారావు, పల్లెపోగు రమేష్, రావిపూడి వెంకటేశ్వర్లు, కే ప్రసాద్, దొప్పలపూడి ఆనందరావు, సీహెచ్ రాము, ఎండీ యూనస్, జీ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వినాయక వ్రతకల్పం పుస్తకాల పంపిణీ

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక ఆర్ అగ్రహారం కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో గుంటూరు అర్బన్ ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక చవితి వ్రతకల్పం పుస్తకాలను పంపిణీ చేశారు. మారుతి పబ్లికేషన్స్ సహకారంతో పలు దుకాణదారుల ఆర్థిక సహాయంతో పుస్తకాల పంపిణీ జరిగింది. సంస్థ అధ్యక్షుడు దింటకుర్తి రవికుమార్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి వెంకట భాస్కరరావు, కోశాధికారి పారేపల్లి చెన్న కేశవ బుజి తదితరులు పాల్గొని 5 వేల పుస్తకాలను పంపిణీ చేశారు.

కోఆప్టెక్స్ వస్త్రాలపై డిస్కౌంటు

గుంటూరు (సాంస్కృతికం): నాజ్ సెంటర్‌లోని తమిళనాడు ప్రభుత్వ చేనేత సంస్థ కోఆప్టెక్స్ దుకాణంలో అన్ని వస్త్రాలపై 30 శాతం తగ్గిస్తున్నట్లు విజయవాడ రీజనల్ ఆఫీస్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ కె చంద్రశేఖరరావు పేర్కొన్నారు. బుధవారం షోరూంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వస్త్రాలను తిలకించారు. కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజి చేబ్రోలు అసోసియేట్ ప్రొఫెసర్ వి కోటేశ్వరరావు, ఎస్ఆర్ఎంవో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ లలిత, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ	- కార్యాలయం
పొన్నూరురోడ్డు	9490618805	- 2119346
లిబర్టీ ఏరియా	9440812284	- 2221810
బస్టాండ్‌ఏరియా	9440812285	- 2224414
నెహ్రూనగర్	9440812292	- 2221760

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసఫ్	: 2322700
పద్మావతి హాస్పిటల్	: 93941 10333

ఫైర్ స్టేషన్

● తూర్పు:
రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857
పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని డిమాండ్

గుంటూరు(విద్య): ఉపాధ్యాయుల నెలవారీ పదోన్నతులు స్వతరం చేపట్టాలని ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.బసవలింగారావు, సయ్యద్ చాంద్‌బాషా ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం ఉన్నత పాఠశాలల్లో ఖాళీలు 31 ఉన్నా యని తెలిపారు. గ్రేడ్-2, పీడీల ఖాళీలు ఉన్నాయని వివరించారు. ఆయా ఖాళీలు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పల్నాడు ప్రాంతాలైన నర్సరావుపేట, సత్తెనపల్లి డివిజన్లలోని స్కూల్స్‌లో ఖాళీ భారీగా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

రోడ్డు అధ్వానం



ద్వారకానగర్ 9వ లైనులో దుస్థితిలోని రోడ్డును బాగు చేయాలి. (ఓ పాఠకుడు)

ఈ రోడ్డుపై రాకపోకలెలా..



స్వర్ణభారతినగర్‌లోని కొత్తరోడ్డు మొదట లైనుకు మోక్షం కల్పించాలి. (ఓ పాఠకుడు)

కాల్వ కాదు.. రోడ్డు



ఐపీడీ కాలనీ ఆరో లైనులో రోజుల తరబడి నిలిచిపోతున్న వర్షం నీరు తొలగించాలి. (ఓ పాఠకుడు)

విద్యార్థి మృతికి బాధ్యులపై చర్యలకు డిమాండ్



మాట్లాడుతున్న కృష్ణానాయక్, భగవాన్‌దాస్ తదితరులు

గుంటూరు(విద్య): విద్యార్థిని మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి, గిరిజన, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.సంఘం నాయకులు కృష్ణానాయక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో విద్యార్థిని మృతికి కారణమైన అసోసియేషన్ నాయకునిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వి భగవాన్‌దాస్ మాట్లాడుతూ యాజమాన్య సంఘాల ముసుగులో విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులపై పాఠశాలల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నవ్యాంధ్ర జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అయ్యస్వామి మాట్లాడుతూ విద్యార్థిని మృతికి నిరసనగా గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నాయకులు బి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు సి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

మా కష్టాలు అర్థం చేసుకోరూ..

- ఎండ, వాన, కాలుష్యంలోనే విధులు
- ట్రాఫిక్ అధికారులు, సిబ్బందికి హెల్మెట్, కళ్ళజోడు, జాకెట్
- అర్బన్ ఎస్పీ విజయరావు



ఈస్ట్ ట్రాఫిక్ సీఐ వంశీధర్‌కు కళ్ళజోడు పెడుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు

గుంటూరు: ఎండనక, వాననక నిత్యం కాలుష్యం కోరల్లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల కష్టాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని వారికి సహకరించాలని అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు సూచించారు. ఈ మేరకు బుధవారం హిందూ కళాశాల సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్బన్ ఎస్పీ విజయరావు ట్రాఫిక్ పోలీసులకు ఆయా పరికరాలను అందించారు. ఇక నుంచి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాల్సిందేనన్నారు. నగరంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న 150 మందికి హెల్మెట్, కళ్ళజోడు, జాకెట్, మాస్కు, ఎల్‌ఈడీ లైట్లను అందజేశారు. హోంగార్డు నుంచి డీఎస్పీ స్థాయి వరకు అందరికీ పోలీసు సంక్షేమం నుంచి కొనుగోలు చేసి అందజేసినట్లు తెలిపారు. ఇక నుంచి నగరంలో ద్విచక్ర వాహన చోదకులంతా హెల్మెట్ ధరించాల్సిందేనన్నారు.

అధునాతన పరికరాల అందజేత హర్షణీయం..

అర్బన్ అడ్మిన్ అదనపు ఎస్పీ వైటీ నాయుడు మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అర్బన్ ఎస్పీ అధునాతన పరికరాలను తెప్పించడం హర్షణీయమన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వాహన చోదకులు, ప్రజలు సహకరించాలని కోరారు. సీసీఎస్ అదనపు ఎస్పీ తిరుపాల్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఎండలో పనిచేస్తున్న సిబ్బందిని దృష్టిలో ఉంచుకుని అర్బన్ ఎస్పీ పరికరాలను అందజేయడం హర్షణీయమన్నారు. ట్రాఫిక్ డీఎస్పీ పాపారావు మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది కోసం అర్బన్ ఎస్పీ ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సరిత, శ్రీనివాస్, మల్లికార్జునరావు, సీఐలు వంశీధర్, వేమారెడ్డి, కె.శ్రీనివాసరావు, చిట్టెం కోటేశ్వరరావు, శివప్రసాద్, శ్రీకాంత్ బాబు, తిరుమలరావు, రవి బాబు, బాలాజీ, బ్రహ్మయ్య, బాలసుందరరావు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాండ్‌లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్



నాగపూర్ చెప్పులు



ఆభరణాలు

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక బ్రాడీపేట ఎల్‌ఈఎం స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్‌లూమ్ హ్యాండీ క్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. బెంగాల్ కాటన్ శారీస్, తంజావూర్ డ్రస్ మెటీరియల్స్, కలంకారి దుస్తులు, నాగపూర్ చెప్పులు, షూలు, వివిధ రకాల స్త్రీల ఆభరణాలు, గోల్డ్ కవరింగ్ నగలు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్, వెదురు, జూట్ హ్యాండ్ బ్యాగ్స్, గృహోపకరణ వస్తువులు, కొండపల్లి బొమ్మలు ఏర్పాటు చేశారు. స్నోవరల్డ్, వివిధ రకాల జెయింట్ వీల్స్ చిన్నారులను ఆకట్టుకుంటున్నాయి. పంజాబ్, మహారాష్ట్ర, బెంగాల్, మధురై నుంచి వచ్చిన కళాకారులు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకాలకు ఉంచారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు ఎం.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఎగ్జిబిషన్ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రేక్షకుల సందర్శనార్థం ఉంచుతున్నట్లు తెలిపారు.

గోవధ లేకుండా చూడాలి

● కమిషనర్ అనురాధ

గుంటూరు(కార్పొరేషన్) : నగరంలో గోవధ లేకుండా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ చల్లా అనురాధ కోరారు. బుధవారం తన చాంబర్‌లో పోలీస్, రెవెన్యూ, యానిమల్ హస్బెండరీ, గోసంరక్షణ సమితి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. రోడ్లపై తిరుగుతున్న ఆవులు, పశువులను బందెలదొడ్డికి తరలించాలని ఆమె కోరారు. మతపెద్దలతో సమావేశం ఏర్పాటు, కరపత్రాలు, మైక్ ప్రచారంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో గోసంరక్షణ సమితి ప్రతినిధులు రామకృష్ణ, సురేష్‌కుమార్‌జైన్, ప్రదీప్‌కుమార్‌జైన్, సీఐలు జి.తిరుమలరావు, సీహెచ్ రాజశేఖర్, డాక్టర్ బి.జగన్నాథబాబు, డాక్టర్ ఎల్.నాగేశ్వరరావు, డీసీలు ఎం.ఏసుదాసు, శ్రీనివాసరావు, హెచ్‌వో శోభారాణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని డిమాండ్

గుంటూరు(విద్య): ఉపాధ్యాయుల నెలవారీ పదోన్నతులు స్వతరం చేపట్టాలని ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.బసవలింగారావు, సయ్యద్ చాంద్‌బాషా ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం ఉన్నత పాఠశాలల్లో ఖాళీలు 31 ఉన్నా యని తెలిపారు. గ్రేడ్-2, పీడీల ఖాళీలు ఉన్నాయని వివరించారు. ఆయా ఖాళీలు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పల్నాడు ప్రాంతాలైన నర్సరావుపేట, సత్తెనపల్లి డివిజన్స్‌లోని స్కూల్స్‌లో ఖాళీ భారీగా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

రోడ్డు అధ్వానం



ద్వారకానగర్ 9వ లైనులో దుస్థితిలోని రోడ్డును బాగు చేయాలి. (ఓ పాఠకుడు)

ఈ రోడ్డుపై రాకపోకలెలా..



స్వర్ణభారతినగర్‌లోని కొత్తరోడ్డు మొదట లైనుకు మోక్షం కల్పించాలి. (ఓ పాఠకుడు)

కాల్వ కాదు.. రోడ్డు



ఐపీడీ కాలనీ ఆరో లైనులో రోజుల తరబడి నిలిచిపోతున్న వర్షం నీరు తొలగించాలి. (ఓ పాఠకుడు)

మా కష్టాలు అర్థం చేసుకోరూ..

- ఎండనక, వాననక కాలుష్యంలోనే విధులు
- ట్రాఫిక్ అధికారులు, సిబ్బందికి హెల్మెట్, కళ్ళజోడు, జాకెట్
- అర్బన్ ఎస్పీ విజయరావు



ఈస్ట్ ట్రాఫిక్ సీఐ వంశీధర్‌కు కళ్ళజోడు పెడుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు

గుంటూరు: ఎండనక, వాననక నిత్యం కాలుష్యం కోరల్లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల కష్టాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని వారికి సహకరించాలని అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు సూచించారు. ఈ మేరకు బుధవారం హిందూ కళాశాల సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్బన్ ఎస్పీ విజయరావు ట్రాఫిక్ పోలీసులకు ఆయా పరికరాలను అందించారు. ఇక నుంచి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాల్సిందేనన్నారు. నగరంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న 150 మందికి హెల్మెట్, కళ్ళజోడు, జాకెట్, మాస్కు, ఎల్ఈడీ లైట్లను అందజేశారు. హోంగార్డు నుంచి డీఎస్పీ స్థాయి వరకు అందరికీ పోలీసు సంక్షేమం నుంచి కొనుగోలు చేసి అందజేసినట్లు తెలిపారు. ఇక నుంచి నగరంలో ద్విచక్ర వాహన చోదకులంతా హెల్మెట్ ధరించాల్సిందేనన్నారు.

అధునాతన పరికరాల అందజేత హర్షణీయం..

అర్బన్ అడ్మిన్ అదనపు ఎస్పీ వైటీ నాయుడు మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అర్బన్ ఎస్పీ అధునాతన పరికరాలను తెప్పించడం హర్షణీయమన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వాహన చోదకులు, ప్రజలు సహకరించాలని కోరారు. సీసీఎస్ అనదపు ఎస్పీ తిరుపాల్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఎండలో పనిచేస్తున్న సిబ్బందిని దృష్టిలో ఉంచుకుని అర్బన్ ఎస్పీ పరికరాలను అందజేయడం హర్షణీయమన్నారు. ట్రాఫిక్ డీఎస్పీ పాపారావు మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది కోసం అర్బన్ ఎస్పీ ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సరిత, శ్రీనివాస్, మల్లికార్జునరావు, సీఐలు వంశీధర్, వేమారెడ్డి, కె.శ్రీనివాసరావు, చిట్టెం కోటేశ్వరరావు, శివప్రసాద్, శ్రీకాంత్ బాబు, తిరుమలరావు, రవి బాబు, బాలాజీ, బ్రహ్మయ్య, బాలసుందరరావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాండ్‌లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్



నాగపూర్ చెప్పులు



ఆభరణాలు

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక బ్రాడీపేట ఎల్ఈఎం స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్‌లూమ్ హ్యాండీ క్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. బెంగాల్ కాటన్ శారీస్, తంజావూర్ డ్రస్ మెటీరియల్స్, కలంకారి దుస్తులు, నాగపూర్ చెప్పులు, షూలు, వివిధ రకాల స్త్రీల ఆభరణాలు, గోల్డ్ కవరింగ్ నగలు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్, వెదురు, జూట్ హ్యాండ్ బ్యాగ్స్, గృహోపకరణ వస్తువులు, కొండపల్లి బొమ్మలు ఏర్పాటు చేశారు. స్నోవరల్డ్, వివిధ రకాల జెయింట్ వీల్స్ చిన్నారులను ఆకట్టుకుంటున్నాయి. పంజాబ్, మహారాష్ట్ర, బెంగాల్, మధురై నుంచి వచ్చిన కళాకారులు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకాలకు ఉంచారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు ఎం.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఎగ్జిబిషన్ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రేక్షకుల సందర్శనార్థం ఉంచుతున్నట్లు తెలిపారు.

విద్యార్థి మృతికి బాధ్యులపై చర్యలకు డిమాండ్



మాట్లాడుతున్న కృష్ణానాయక్, భగవాన్‌దాస్ తదితరులు

గుంటూరు(విద్య): విద్యార్థిని మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి, గిరిజన, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.సంఘం నాయకులు కృష్ణానాయక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో విద్యార్థిని మృతికి కారణమైన అసోసియేషన్ నాయకునిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి భగవాన్‌దాస్ మాట్లాడుతూ యాజమాన్య సంఘాల ముసుగులో విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులపై పాఠశాలల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నవ్యాంధ్ర జేఏసి రాష్ట్ర అధ్యక్షులు అయ్యస్వామి మాట్లాడుతూ విద్యార్థిని మృతికి నిరసనగా గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు సి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

గోవధ లేకుండా చూడాలి

- కమిషనర్ అనురాధ

గుంటూరు(కార్పొరేషన్) : నగరంలో గోవధ లేకుండా చర్యలు తీసుకోవాలని నగర కమిషర్ చల్లా అనురాధ కోరారు. బుధవారం తన చాంబర్‌లో పోలీస్, రెవెన్యూ, యానిమల్ హస్బెండరీ, గోసంరక్షణ సమితి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. రోడ్లపై తిరుగుతున్న ఆవులు, పశువులను బందెలదొడ్డికి తరలించాలని ఆమె కోరారు. మతపెద్దలతో సమావేశం ఏర్పాటు, కరపత్రాలు, మైక్ ప్రచారంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో గోసంరక్షణ సమితి ప్రతినిధులు రామకృష్ణ, సురేష్‌కుమార్‌జైన్, ప్రదీప్‌కుమార్‌జైన్, సీఐలు జి.తిరుమలరావు, సీహెచ్ రాజశేఖర్, డాక్టర్ బి.జగన్నాథబాబు, డాక్టర్ ఎల్.నాగేశ్వరరావు, డీసీలు ఎం.ఏసుదాసు, శ్రీనివాసరావు, హెచ్‌వో శోభారాణి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు: విద్యుత్‌లైన్ల ఏర్పాటులో భాగంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుంటూరు టౌన్-2 ఏడీఈ బి చంద్రానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్‌గాంధీ కాలనీ ఆరోలైను నుంచి పదో లైను వరకు, రాజేశ్వరరావు కాలనీ, ఎన్‌టీఆర్ కాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే నల్లచెరువు, మేనకాగాంధీనగర్, వర్కర్స్ కాలనీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుంటూరు టౌన్-3 ఏడీఈ బలరామిరెడ్డి మరో ప్రకటనలో తెలిపారు.

ఆర్‌ఎంపీలకు గుర్తింపు హర్షణీయం

గుంటూరు (మెడికల్): రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌ఎంపీల గుర్తింపునకు ప్రభుత్వం జీవో నెంబర్ 465 విడుదల చేయడం హర్షణీయమని తెలుగునాడు కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొత్తపేటలోని సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన విజయోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రవి చంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ 40 ఏళ్లుగా తమకు గుర్తింపు ఇవ్వాలని ఆర్‌ఎంపీలు చేస్తున్న పోరాటానికి సీఎం చంద్రబాబు తెరదించారని, అందరికీ గుర్తింపు ఇచ్చేందుకు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు జీవో జారీ చేయడం ప్రశంసనీయమని తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఎండీ అబ్దుల్ సత్తార్ ప్రసంగిస్తూ టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు టీ హనుమంతరావు, వైవీఎస్‌ఆర్‌ఏ శాస్త్రి, ఎస్ మనోహరన్, టీ నరసింహరావు, బీ శ్రీనివాసరావు, అనిల్, రత్నకుమార్, రమాదేవి, పుష్పలీల పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ జానీమూన్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: పర్యావరణాన్ని కాపాడటానికి అందరూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్ సూచించారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాలంటూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో బుధవారం భారతీయ విద్యాభవన్ నుంచి కలెక్టరేట్‌లోని రెవెన్యూ కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని చైర్‌పర్సన్ జానీమూన్ ప్రారంభించారు. భారతీయ విద్యాభవన్ ప్రిన్సిపాల్ శాంతకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీ సీఈవో సోమేపల్లి వెంకట సుబ్బయ్య, నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కన్వీనర్ తిరుపతిరెడ్డి, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

గుంటూరు(విద్య): విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న నైపుణ్యాలను, ప్రతిభను వెలికి తీయడానికి ఏటా గోగినేని కనకయ్య కళానికేతన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్వీఆర్ బీఈడీ కళాశాలలో బుధవారం నిర్వహించిన దేశభక్తి గీతాలు, శాస్త్రీయ సంగీతం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుతోపాటు మనోవికాసం విద్యార్థులకు ఎంతో అవసరమని చెప్పారు. ఇటువంటి పోటీల ద్వారా దేశభక్తితోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ రాయపాటి మోహన్‌సాయికృష్ణ, కళానికేతన్ కార్యదర్శి జి రంగారావు, కళాశాల కార్యదర్శి గద్దె మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న రాయపాటి శ్రీనివాస్ తదితరులు

తెల్లదొరలను ఎదిరించిన ధైర్యశాలి టంగుటూరి





ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ, గిరిధర్, బ్రాహ్మణ సేవా సమితి సభ్యుల నివాళి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వాళ్లను ఎదిరించిన ధైర్యశాలి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులని పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం బృందావన్‌గార్డెన్స్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ, మద్దాళి గిరిధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మోదుగుల మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఒక పార్కుకు ప్రకాశం పంతులు పేరు పెట్టడానికి నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు వట్టికూటి హర్షవర్ధన్, సుకవాసి శ్రీనివాసరావు, కసుకుర్తి హన్మంతరావు, కంచర్ల శివరామయ్య, పోతురాజు ఉమాదేవి, విజయలక్ష్మి, థామస్, ఓంకార్, కోటేశ్వరరావు, దయా రత్నం, లక్ష్మీనారాయణ, రామారావు, రాజేష్, సురేష్, సుందరరావు, రామకృష్ణ, మీరయ్య, నాగేశ్వరరావు, సురేష్, జగన్‌మోహన్ పాల్గొన్నారు.

పట్టాభిపురం మున్సిపల్ పాఠశాలలో..

గుంటూరు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావూరు లక్ష్మీనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో బుధవారం పట్టాభిపురంలో మున్సిపల్ పాఠశాలలో నిర్వహించారు. ఎమ్మెల్యే మోదుగుల, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావులు విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. సీహెచ్ సుబ్రమణ్యం, గాయత్రి పాల్గొన్నారు.

● రాజీవ్‌గాంధీభవన్‌లో జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మాదా ముత్యాలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరు లక్ష్మీనారాయణశాస్త్రి, వణుకూరి శ్రీనివాసరెడ్డి, కొరివి వినయ్‌కుమార్, మొగిలి శివకుమార్, సవరం రోహిత్, గంటా కిరణ్, అడవి ఆంజనేయులు, మద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయంలో..

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక బ్రాడీపేట బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. సమితి ప్రెసిడెంట్ గొల్లపూడి రామకృష్ణారావు, కార్యదర్శి బి శేషసాయి, సభ్యులు తుళ్లూరు ప్రకాశ్, మూర్తి, సత్యనారాయణమూర్తి, పాండు, కె బాలకృష్ణ, శ్రీనివాస్, సోమశేఖర్, పాంచజన్య శర్మ, పీఎన్ మూర్తి, బి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

కేన్సర్ వార్డును నిర్మించడం అభినందనీయం : ముస్తఫా



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, చిత్రంలో డాక్టర్ రాజునాయుడు, స్వాతి తదితరులు

గుంటూరు (మెడికల్): నాట్కో ట్రస్ట్ ఆర్థిక సాయం రూ.16.50 కోట్లతో ప్రభుత్వాస్పత్రిలో నిర్మాణం చేపట్టిన నూతన కేన్సర్ వార్డు అందుబాటులోకి వస్తే పేద రోగులకు మెరుగైన వైద్యసేవలు లభిస్తాయని గుంటూరు తూర్పు శాసన సభ్యుడు మహమ్మద్ ముస్తఫా పేర్కొన్నారు. ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో బుధవారం వివిధ అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముస్తఫాతో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, ఆర్‌ఎంవోలు డాక్టర్ రమేష్, డాక్టర్ ఆదినారాయణ, నాట్కో ట్రస్ట్ ప్రతినిధి వెంకట సత్యస్వాతి తదితరులు పాల్గొన్నారు. కేన్సర్ వార్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ముస్తఫా ఆర్‌ఎంవో రమేష్‌తో కలసి పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. ఓపీ విభాగంలో ఫ్యాన్లు ఏర్పాటు చేసి రోగులకు స్వాంతన కలిగించాలని ఎమ్మెల్యే ముస్తఫా సూచించారు.

తుర్కమినిస్తాన్‌లో సాయిమంజీర విద్యార్థుల నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శనలో పాల్గొననున్న కళాకారులు

గుంటూరు (సాంస్కృతికం): తుర్కమినిస్తాన్ రాజధాని అజ్గాబాద్‌లోను, తుర్కమిన్‌బాజిలలో 24, 25 తేదీల్లో నగరానికి చెందిన శ్రీసాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు నృత్య ప్రదర్శన చేయనున్నట్లు నాట్యాచార్య కాజా వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. అచ్చుత మానస నేతృత్వంలో కాజా సుబ్రహ్మణ్యం నృత్య దర్శకత్వంలో పలు అంశాలను ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బృందంలో కాజా వెంకట సుబ్రహ్మణ్యం, అచ్యుత మానస, కుమార సూర్యనారాణ, శ్రీధరాచారి, వాసు, చక్రపాణి, కార్తీక్, సాయి మంజీర, మోహన శృతికీర్తి, రూపాదేవి, రాధా సౌగంధి, నాగశ్రీ ప్రవల్లిక, విశ్రాంత ఐజీ అచ్యుత రవి చంద్రలు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా బుధవారం బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు, సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బూసురపల్లి వెంకటేశ్వర్లు, మోదుగుల రవి కృష్ణ, వెంకటగిరి నాగలక్ష్మి, సెట్లం చంద్రమోహన్, ఎం బాల చంద్రరావు, నాట్య బృందాన్ని అభినందించారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
బ్రాడీపేట	9440812287	2221760
గుజ్జనగుండ్ల	9440812288	2231151
జ్కృష్ణనగర్	9440812291	2256506
గోరంట్ల	9440812290	2331200
వికాస్‌నగర్	8330938792	2221151
నగరంపాలెం	9440812289	2235447
చుట్టుగుంట	7382623147	2254065
నల్లచెరువు	9440812283	2324708

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	92464 48899
లయన్స్ విజన్	98859 09188
సెయింట్ జోసఫ్స్	2322700
పద్మావతిహాస్పిటల్	93941 10333

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

ఫైర్ స్టేషన్

● పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్‌ఐ) - 9963731643
తూర్పు:
రామకృష్ణ (ఎస్‌ఐ) - 9963731857

కార్పొరేషన్ హెల్ప్ లైన్			
అదనపు కమిషనర్(రెవెన్యూ, ఎడ్యుకేషన్)	9849908386	ఎంహెచ్‌వో -2(పశ్చిమ)....	9177001865
డిప్యూటీ కమిషనర్(శానిటేషన్, ఉపాసెల్)....	9849908364	బయాలజిస్ట్-	9849908366
సూపరింటెండెంట్ ఇంజనీర్	9849908400	మేనేజర్ -	9849908374
సిటీ ప్లానర్	9959666914	ఫిర్యాదుల విభాగం -	
ఎంహెచ్‌వో-1(తూర్పు)	9849908398		0863 -2345103

అందరికీ ఆదర్శం ప్రకాశం పంతులు జీవితం



ప్రకాశం పంతులు జయంతి సభలో మాట్లాడుతున్న కమిషనర్ అనురాధ

గుంటూరు(కార్పొరేషన్): నేటి తరం స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని వాటిని అనుసరించాలని కమిషనర్ చల్లా అనురాధ తెలిపారు. బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జయంతి వేడుకులను నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరంగా కమిషనర్ మాట్లాడుతూ 2014 నుంచి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం పంతులు వంటి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. రాజమండ్రికి చైర్మన్‌గా, ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పతులు పని చేశారన్నారు. ఇంగ్లండ్‌లో బారిస్టర్ చేసిన మొట్టమొదటి తెలుగువాడని ఆమె తెలిపారు. సైమన్ కమిషన్‌ను గో బ్యాక్ అంటూ గర్జించారని, ప్రాణాలకు తెగించి చూపించిన ధైర్యసాహసాలతో తెలుగువారు ఆయనను ఆంధ్రకేసరిగా గౌరవించారని తెలిపారు. అదనపు కమిషనర్ రామచంద్రారెడ్డి, సిటీ ప్లానర్ చక్రపాణి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చిన్నప్పరెడ్డి, మేనేజర్ వెంకట్రామయ్య, మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు నమ్రత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్

జిల్లా పరిషత్‌లో..

ఆంధ్రజ్యోతి - గుంటూరు: టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. చైర్‌పర్సన్ జానీమూన్, సీఈవో సోమేపల్లి వెంకట సుబ్బయ్య, పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, కూచిపూడి మోహనరావు, పాల్, వడ్లమూడి చంద్రమోహన్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ ఆకృతుల్లో వినాయకులు

ఆకట్టుకుంటున్న విగ్రహాలు.. నగరంలో కొనుగోలుదారుల సందడి



గుంటూరు: రెండు రోజుల ముందుగానే నగరంలో వినాయక చవితి సందడి కనిపిస్తోంది. హిందూ కళాశాల సెంటర్, అమరావతిరోడ్డు, నల్లపాడురోడ్డు, పెదకాకాని రహదారుల్లో అమ్మకాల కోసం గణనాథుల విగ్రహాలు కొలువుతీరాయి. హిందూ కళాశాల సెంటర్‌లో రహదారులకు ఇరువైపులా వివిధ ఆకృతుల్లో ఉన్న వినాయక విగ్రహాలను విక్రయానికి సిద్ధం చేశారు. వివిధ ఆకృతుల్లో ఉన్న విగ్రహాలతో పాటు పలు రకాల గణేష్ విగ్రహాలను చూపరులను ఆకట్టుకుంటున్నాయి. రంగు రంగులతో ప్లాస్ట్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. పండుగ మూడు రోజులు ముందుగానే చవితి పందిళ్ళ నిర్వాహకులు కొనుగోళ్ళు చేసేందుకు చేరుకోవటంతో అక్కడ కొనుగోళ్ళ సందడి కనిపిస్తోంది. కొందరు చవితి పందిళ్ళ నిర్వాహకులు ముందుగానే అడ్వాన్స్ అందజేసి విగ్రహాలను బుక్ చేసుకుంటున్నారు. మరికొందరు నల్లపాడురోడ్డు, పెదకాకాని రహదారులలో విగ్రహాలు తయారు చేసే వారివద్దకెళ్ళి ఆర్డర్లు ఇస్తున్నారు. మరో వైపు వాతావరణం కూడా విక్రయదారులకు కలిసి వస్తోంది. మొన్నటి వరకు వానతో ఆందోళన చెందిన విక్రయదారులు బుధవారం తెరిపివ్వటంతో కొంత ఊరటనిచ్చినట్లయింది.





విజ్ఞాన్‌లో బటర్‌ఫ్లై డే

గుంటూరు(విద్య): స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని విజ్ఞాన్ లిటిల్స్‌లో బటర్‌ఫ్లై డే వేడుకలు నిర్వహించారు. సృష్టిలోని ప్రాణులు, జీవరాసుల గురించి చిన్నారులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నిర్మల తెలిపారు. సీతాకోక చిలుక వేషధారణలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



సీతాకోక చిలుక వేషధారణలో చిన్నారులు

రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలి

గుంటూరు(కార్పొరేషన్): నగరంలో రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలని అదనపు కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం రెవెన్యూ విభాగంలోని బిల్ కలెక్టర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017 - 18 మొదటి అర్ధ సంవత్సరం ముగుస్తున్నప్పటికీ రోజువారి రెవెన్యూ వసూళ్లు మందకోడిగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ శాతం వసూళ్లు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. వచ్చే సమావేశం నాటికి నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించని వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో లక్ష్యాలు అదిగమించని బిల్ కలెక్టర్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ రికవరీలో తక్కువశాతం ఉన్న వార్డుల్లో ఆటోలతో ప్రచారం నిర్వహించామని తెలిపారు. మొండి బకాయిదారుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు ఎస్‌ఎన్ ప్రసాద్, డి.వేణుబాబు పాల్గొన్నారు.



డ్రాయింగ్ పోటీల్లో విజ్ఞాన్ విద్యార్థులకు బహుమతులు

గుంటూరు(విద్య): డ్రాయింగ్ పోటీల్లో విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారని ప్రిన్సిపాల్ డీ దమయంతి ఒక ప్రకటనలో తెలిపారు. సంస్కార భారతి నిర్వహించిన పోటీల్లో కే నయన, ఎం గిరిష్‌భావాని మిత్ర ద్వితీయ బహుమతులు సాధించారన్నారు. విద్యార్థులను ఏవో అనురాధ, వైస్‌ప్రిన్సిపాల్ జీ రమ తదితరులు అభినందించారు.

కరాటే పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య): రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌పిప్ పోటీల్లో భాష్యం లిటిల్ ఛాంప్స్ విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. ఈ నెల 20న మంగళగిరిలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థులు జీ వెంకటసాయి, ఎం హర్ష, ఐ జ్ఞానేశ్వర్, జీ దీపు(బంగారు పతకాలు), ఎన్ హరి సాంబశివరావు, ఎం భవజ్ఞసాయి, ఎం కౌషిక్, ఎండీ ఖాదర్ బేగ్ (వెండిపతకాలు), ఏ అక్షయ, ఎం మనోజ్‌కుమార్, జీవీ రోహిత్, శ్రీమంత్(క్యాంస) సాధించారన్నారు. విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, కోచ్ సురేష్ తదితరులు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం ప్రిన్సిపాల్ కిషోర్

నగరంలో నేడు...

- ఉదయం 9 గంటలకు రింగ్ రోడ్డులోని శుభమ్ కల్యాణ మండపంలో ఆభరణాల ఎగ్జిబిన్.
- ఉదయం 9 గంటలకు లక్ష్మీపురంలోని తన కార్యాలయంలో ఎమ్మెల్సీ మాణిక్యవర ప్రసాద్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో భేటీ.
- ఉదయం 10 గంటల నుంచి నాజ్ సెంటర్‌లోని గుంటగ్రౌండ్‌లో చేనేత హస్తకళల ప్రదర్శన.
- సాయంత్రం 4 గంటలకు ఎల్ఈఎం స్కూల్ గ్రౌండ్‌లో హ్యాండ్ లూమ్, హ్యాండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్.

తలాక్ రద్దును ప్రతి ముస్లిం మహిళ స్వాగతిస్తుంది

గుంటూరు(సంగడిగుంట): తలాక్ రద్దును ప్రతి ముస్లిం మహిళ స్వాగతిస్తుందని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు అమ్మిశెట్టి ఆంజనేయులు తెలిపారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయం ప్రతి ముస్లిం మహిళకు భద్రతను ఇస్తుందన్నారు. మైనార్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ ఇస్లాంలో కాని, ఖురాన్‌లో కాని ఎక్కడా తలాక్ వ్యవస్థ లేదనిన్నారు. మహిళా మోర్చ అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి, రంగా, ఆలూరి కోటేశ్వరరావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.